



ఎడిటర్ : గద్దం నాగరాజు

RNI . TELTEL / 2022 / 83463

జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
శనివారం
5 ఏప్రిల్ 2025
సంపుటి : 279
సంచిక : 2
పేజీలు : 12
వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa

Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna




## వక్ఫ్ బిల్లు ఆమోదంపై ప్రధాని హర్షం

- చారిత్రాత్మక మలుపు అని పేర్కొన్న మోడీ

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 4 తరంగాలు**

వక్ఫ్ సవరణ బిల్లు-2025 ఎట్టకేలకు పార్లమెంటు ఆమోదం పొందడంతో ప్రధాని మోడీ హర్షం వ్యక్తం చేశారు. ఇది చారిత్రక ఆవశ్యకత ఉన్న బిల్లు అని తెలిపారు. దేశవ్యాప్తంగా విస్తృత చర్చతో పాటు-అధికార, విపక్షాల మధ్య తీవ్ర వాగ్వాదాల నడుమ ఉభయ సభలు ఈ బిల్లును ఆమోదించాయి. తొలుత బుధవారం సుదీర్ఘ చర్చ -మిగతా 3 లో




## పకడ్బందీగా ఇంటర్మీడియట్ మూల్యాంకనం

- మొత్తం 19 సెంటర్లల్లో ఏప్రిల్ 10వ తేదీ వరకు మూల్యాంకనం

**హైదరాబాద్, ఏప్రిల్ 4 తరంగాలు**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్మీడియట్ జవాబుపత్రాల మూల్యాంకనం జరుగుతున్న సంగతి తెలిసిందే. మొత్తం 19 సెంటర్లల్లో ఏప్రిల్ 10వ తేదీ వరకు మూల్యాంకన ప్రక్రియ కొనసాగనుంది. అయితే -మిగతా 3 లో



## గ్రూప్-1 నియామకాలుకు లైన్‌క్లీయర్

- జీవో 29 ను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్ కొట్టివేత


**న్యూఢిల్లీ, ఏప్రిల్ 4 తరంగాలు**

గ్రూప్-1 నియామకాలుకు లైన్‌క్లీయర్ అయ్యింది. తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన జీవో 29 చెల్లుబాటుపై దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేసింది. జీవో 29 చెల్లుబాటును సవాల్ చేస్తూ గ్రూప్ 1 అభ్యర్థులు సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. దీనిపై తాజాగా విచారణ చేపట్టిన న్యాయస్థానం పిటిషన్‌ను -మిగతా 3 లో



## తెలంగాణలో మెరుగైన విద్యావ్యవస్థ

### రూపకల్పన పై ప్రభుత్వం దృష్టి




- క్షేత్రస్థాయి పరిశీలనతో పాలసీ రూపొందించాలి
- మేధావులు, అధికారులు, ఎన్జీవోలత సమీక్ష
- కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సీఎం రేవంత్ సమీక్ష

**హైదరాబాద్ ఏప్రిల్ 4 తరంగాలు**

తెలంగాణ రాష్ట్రంలో మెరుగైన విద్యావ్యవస్థ రూపకల్పనకు ప్రభుత్వం దృష్టి సారించింది. ఇందులో భాగంగా సమగ్ర విధాన పత్రం రూపొందించాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి విద్యా కమిషన్‌ను ఆదేశించారు. ఉత్తమ విద్యా వ్యవస్థ ఏర్పాటుకు ఎంత వ్యయమైనా వెనుకాడమని సీఎం తెలిపారు. మనకు ఉన్న వనరులు -మిగతా 3 లో

## బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఎన్. గౌతమ్ రావు

- ఈనెల 23న పోలింగ్..25 ఫలితాలు

**హైదరాబాద్,**

హైదరాబాద్ స్థానిక సంస్థల కోటాలో ఎమ్మెల్సీ అభ్యర్థి పేరును పార్టీ అధిష్టానం శు క్రవారం ప్రకటించింది. ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఎన్.గౌతవమ్ రావు పేరును ఖరారు చేసింది -మిగతా 3 లో



## అమెరికన్ గోల్డ్ కార్డుకు భారీగా స్పందన

- ఇప్పటికే వేయి కార్డులు జారీ అయినట్లు సమాచారం
- ట్రంప్ విధానాలతో హెచ్-1 వీసాదారుల్లో భయం
- దేశం విడిచి వచ్చేందుకు వెనుకంజ

**వాషింగ్టన్ ఏప్రిల్ 4 తరంగాలు**

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవలే గోల్డ్ కార్డు ఆఫర్ ప్రకటించిన వెంటనే భారీగా స్పందన వస్తోంది. ఆదాయం పెంచుకునేందుకు ట్రంప్ వేసిన ఎత్తుగడలు ఫలిస్తున్నాయి. ప్రస్తుతం ఉన్న పెట్టుబడి వీసా ఈబీ-5 స్థానంలో గోల్డ్ కార్డు తీసుకురానున్నట్లు వెల్లడించాక పలువురు ఆసక్తి చూపుతున్నారు. 5 మిలియన్ డాలర్లు అంటే సుమారు 44 కోట్లు చెల్లించగలిగే -మిగతా 3 లో



## రేషన్ కార్డుదారులకు కేంద్రం శుభవార్త

- ఇకెవైసీ గడువు ఏప్రిల్ 30 వరకు పొడిగింపు

**హైదరాబాద్ ఏప్రిల్ 4 తరంగాలు**

రేషన్ కార్డుదారులకు కేంద్రం గుడ్ న్యూస్ చెప్పింది. రేషన్ కార్డుదారుల కోసం ఇకెవైసీ ఈ పక్రియ గడువును మళ్లీ పొడిగించింది. ఈ ఏడాది ఏప్రిల్ 30వ తేదీ వరకు దీనిని పొడిగించినట్లు- ప్రకటించింది. అసలు అయితే మార్చి 31వ తేదీ వరకు ఈ గడువు విధించిన సంగతి తెలిసిందే. జాతీయ ఆహార భద్రతా చట్టం కింద లబ్ధిదారులకు సబ్సిడీ పంపిణీలో పారదర్శకతను నిర్ధారించడం..అలాగే అర్హత లేని వ్యక్తుల దుర్వినియోగాన్ని నివారించడం -మిగతా 3 లో

## జింకలపై కుక్కల దాడి ఎంతో కలిచివేసింది

- గతంలో ఇలాంటి ఘటనలు చూశామా..?
- మాజీ మంత్రి కేటీఆర్

**హైదరాబాద్,తరంగాలు**

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో కుక్కల దాడిలో ఓ జింక ప్రాణాలు కోల్పోయిన సంఘటన ఎంతోగానో కలిసివేసిందని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. ఇదివరకు ఇలాంటి ఘటనలు -మిగతా 3 లో



## హెచ్‌సీయూ వివాదానికి చెక్ పెట్టేందుకు ప్రభుత్వం కసరత్తు

- సచివాలయంలో మంత్రుల కమిటీ భేటీ




- సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో కార్యాచరణ

**హైదరాబాద్, ఏప్రిల్ 4 తరంగాలు**

హెచ్‌సీయూ వివాదానికి చెక్ పెట్టేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. దీనిపై శుక్రవారం సచివాలయంలో మంత్రుల కమిటీ సభ్యులు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో సీఎస్ శాంతికుమారి భేటీ అయ్యారు. ఇప్పటికే ముగ్గురు మంత్రులతో ప్రభుత్వం కమిటీ ఏర్పాటు చేసింది. కమిటీలో భట్టి విక్రమార్క, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఉన్నారు. కోర్టు తీర్పులను పరిగణలోకి తీసుకుంటామని -మిగతా 3 లో



## హిందువుల రక్షణపై దృష్టి పెట్టండి

- బంగ్లా నేతకు ప్రధాని మోడీ హెచ్చరిక లాంటి సూచన

**బ్యాంకాక్, ఏప్రిల్ 4 తరంగాలు**

బంగ్లాదేశ్‌లో హిందువుల రక్షణకు తక్షణ చర్యలు తీసుకోవాలని భారత్ కోరింది. ఈ మేరకు థాయిలాండ్ పర్యటనలో ఉన్న ప్రధాని మోడీ బంగ్లా తాత్కాలిక ప్రభుత్వాధినేత యూనస్‌తో భేటీలో నిర్మొహమాటంగా ఈ విషయం చెప్పారు. బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వాధినేతగా అధికారంలోకి -మిగతా 3 లో

తరంగాలు Tharangalu Daily News Paper RNI. TELTEL / 2022 / 83463

# తెలంగాణలో మెరుగైన విద్యావ్యవస్థ

(మొదటి తరువాయి)

సద్వినియోగం చేసుకోవాలని, విద్యా వ్యవస్థలో తెలంగాణ అగ్రగామిగా ఉండేందుకు దోహదపడేలా సూచనలు, సలహాలు ఉండాలని సీఎం సూచించారు. క్షేత్ర స్థాయి పరిస్థితులకు అద్దం పట్టేలా విధానపత్రం ఉండాలని,అదే సమయంలో అది ఆచరణకు దూరంగా ఉండకుండా చూసుకోవాలని సీఎం హితవు పలికారు.ప్రస్తుత విద్యా వ్యవస్థలో లోపాలు.. తీసుకురావల్సిన సంస్కరణలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కమాండ్ కంట్రోల్ రూమ్‌లో శుక్రవారం సమీక్ష నిర్వహించారు. విద్యా రంగానికి తమ ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యత, ఉపాధ్యాయుల నియామకం, అమ్మ ఆదర్శ కమిటీలు, పుస్తకాలు, యూనిఫాంల పంపిణీతో పాటు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్స్ స్కూళ్లు, యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీల నిర్మాణాన్ని ముఖ్యమంత్రి వివరించారు. ప్రాథమిక దశలో అందే విద్యతోనే పునాది బలపడుతుందని.. ప్రాథమిక విద్యను బలోపేతం చేస్తే ఉన్నత చదువుల్లో విద్యార్థులు మరింత మెరుగ్గా రాణించగలరని సీఎం రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా ప్రాథమిక విద్య స్థాయిలో ఎలాంటి సంస్కరణలు అవసరమన్న అంశంపై చర్చించారు. జీవన ప్రమాణాలు పెంచే విధంగా విద్యావిధానం ఉండాలని అధికారులకు సూచించారు. భాషతోపాటు-, విద్యార్థుల్లో విషయ పరిజ్ఞానం పెరిగేలా ఈ పాలసీ ఉండాలన్నారు. ఉత్తమ విద్యా వ్యవస్థ కోసం ఎంత ఖర్చయినా కాంగ్రెస్ ప్రభుత్వం వెనకాడబోదన్నారు. అంగన్‌వాడీలు, ప్రాథమిక పాఠశాల స్థాయిలో తీసుకురావల్సిన మార్పులపై సమాజంలోని వివిధ సంఘాలు, ప్రముఖులతో చర్చించి మెరుగైన విధాన పత్రం రూపొందించాలని సీఎం సూచించారు. వివిధ రాష్ట్రాల్లోని పర్యటనలు, ఆయా రాష్ట్రాలు, ఇతర దేశాల్లో ప్రాథమిక విద్యలో అనుసరిస్తున్న విధానాలను విద్యా కమిషన్ ఛైర్మన్ ఆకునూరి మురళీ పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. 1960 దశకం నుంచి ప్రస్తుతం వరకు విద్యా వ్యవస్థలోని తీసుకువచ్చిన పలు సంస్కరణలు క్రమేణా విద్యార్థుల సృజనాత్మక శక్తి, ఆలోచనా ధోరణిని ఎలా హరించి వేశాయో ఫౌండేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జయప్రకాశ్ నారాయణ వివరించారు. విద్యా వ్యవస్థలో మార్పులకు పరీక్షల విధానం, పాఠశాలల్లో తనిఖీలు, జీవన నైపుణ్యాల పెంపునకు తీసుకోవాల్సిన చర్యలను ఆయన సూచించారు. సమీక్షలో ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు కేశవరావు, శ్రీనివాసరాజు, ముఖ్యమంత్రి కార్యదర్శి మాణిక్ రాజ్, సీఎం ఓఎస్డీ వేముల శ్రీనివాసులు, విద్యా శాఖ కార్యదర్శి యోగితా రాణా, ప్రాథమిక విద్యా శాఖ డైరెక్టర్ నరసింహారెడ్డి, విద్యా కమిషన్ సభ్యులు ప్రొఫెసర్ పి.ఎల్.విశ్వేశ్వర్‌రావు, చారకొండ వెంకటేష్, కె.జ్యోత్స్న శివారెడ్డి, పలు ఎన్జీవోల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న విశ్రాంత ఐఏఎస్ అధికారి జయప్రకాశ్ నారాయణ పలు కీలక సూచనలు చేశారు. విద్యా వ్యవస్థలో 1960 నుంచి చోటు- చేసుకున్న మార్పులు ఏవిధంగా నష్టం కలిగించాయో వివరించారు. బోధన ప్రమాణాలు ఏవిధంగా ఉండాలన్న దానిపై పలు సూచనలు చేశారు. ఆయనతోపాటు- సీనియర్ నేత కె.కేశవరావు కూడా కొన్ని సూచలను చేశారు. వీటన్నింటినీ క్రోడీకరిస్తూ ఆచరణయోగ్యమైన పాలసీని తయారు చేయాలని సీఎం విద్యాశాఖను ఆదేశించారు.

## రేషన్ కార్డుదారులకు కేంద్రం శుభవార్త

(మొదటి తరువాయి)

కోసం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ పొడిగింపు వల్ల ఇప్పటి వరకు ˉఈ పూర్తి చేయని రేషన్ కార్డుదారులు ఏప్రిల్ 30 వరకు ఈ పక్రియను పూర్తి చేసుకోవచ్చునని సూచించింది. అధికారులు సైతం ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించింది. ఎందుకంటే మరోసారి గడువు పొడిగించే అవకాశం ఉండక పోవచ్చని వివరిస్తున్నారు. ।-ఔళ్ఈ పూర్తి చేయని వారి రేషన్ కార్డులు రద్దు కావచ్చునని స్పష్టం చేస్తుంది. దీని వల్ల ఉచిత రేషన్ సౌకర్యం కోల్పోయే ప్రమాదం ఉందని పేర్కొంది. ఈ విషయంలో అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం గత కొన్ని నెలలుగా ప్రచారం నిర్వహిస్తోంది. ।ఈ పక్రియను సులభంగా పూర్తి చేయడానికి రేషన్ షాపులు, ఆధార్ కేంద్రాలు లేదా ఆన్‌లైన్ పోర్టల్‌లను సంప్రదించవచ్చునని కేంద్రం స్పష్టమైన వివరణ ఇచ్చింది. మరోవైపు తెలంగాణ ప్రభుత్వం కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించింది. అందుకు గడువు సైతం విధించింది. ఈ గడువు పూర్తయిన వెంటనే.. ప్రభుత్వ సిబ్బంది విచారణ చేపట్టి.. అర్హులైన వారికి రేషన్ కార్డులు మంజూరు చేయనున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పదేళ్ల పాటు- ఒక్క రేషన్ కార్డు సైతం మంజూరు చేయలేదంటూ ఇప్పటికే అధికార కాంగ్రెస్ పార్టీ నేతలు ఆరోపణలు గుప్పిస్తున్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అర్హులైన అందరికీ తెల్ల రేషన్ కార్డు మంజూరు చేస్తామని ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ స్పష్టమైన హామీ ఇచ్చిన విషయం విదితమే

## జింకలపై కుక్కల దాడి ఎంతో కలిచివేసింది

(మొదటి తరువాయి)

ఎప్పుడైనా హెచ్‌సీయూలో చూశామా అని కాంగ్రెస్‌ను ఆయన నిలదీశారు. ఈ రక్తపు మరకలు కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ చేతికే అంటాయని కేటీఆర్ పేర్కొన్నారు. అత్యాశతో కూడిన కాంగ్రెస్ ప్రభుత్వం జింకలకు నెలవైన కంచ గచ్చిబౌలి భూములను ధ్వంసం చేసింది. దీంతో ఆ ప్రాంతంలో కుక్కలు విచ్చలవిడిగా సంచరిస్తూ జింకను చంపాయి. కంచ గచ్చిబౌలి మినీ ఫారెస్ట్‌ను రేవంత్ రెడ్డి బుద్ధిహీనంగా ధ్వంసం చేయడం వల్ల విలువైన వృక్ష, జంతుజాలం నష్టపోయింది అని కేటీఆర్ పేర్కొన్నారు. వన్యప్రాణుల ఈ దారుణ హత్యపై దృష్టి సారించాలని సుప్రీంకోర్టును అభ్యర్థిస్తున్నట్లు కేటీఆర్ తెలిపారు. కంచ గచ్చిబౌలిలో 100 ఎకరాల్లో చెట్లను నరికివేయడంతో.. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ సౌత్ క్యాంపస్ హాస్టల్ వైపు జింక వచ్చింది. జింకను చూసిన కుక్కలు మొరుగుతూ.. దానిపై విచక్షణారహితంగా దాడికి పాల్పడ్డాయి. కుక్కల దాడిలో తీవ్రంగా గాయపడిన జింకను హెచ్‌సీయూ విద్యార్థులు, సెక్యూరిటీ సిబ్బంది.. వెటర్నరీ ఆస్పత్రికి తరలించారు. జింకకు తీవ్ర రక్తస్రావం జరిగింది. దీంతో అది చనిపోయింది. ఇక చాలా జింకలు జనావాసాల్లోకి వస్తున్నాయి. ఆ జింకలను జనాలు చేరదీసి.. వాటికి నీళ్లను అందిస్తున్నారు. మూడు రోజుల్లో 100 ఎకరాల్లో పచ్చని చెట్లను నరికివేయడంతో రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై జనాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పర్యావరణానికి ముప్పు కలిగించే విధంగా రేవంత్ రెడ్డి ప్రవర్తిస్తున్నారని ధ్వజమెత్తుతున్నారు.

# అమెరికన్ గోల్డ్ కార్డుకు భారీగా స్పందన

(మొదటి తరువాయి)

వారికి నేరుగా అమెరికా పౌరసత్వాన్ని ఇస్తున్నారు. ట్రంప్ ప్రకటించిన ఈ గోల్డ్ కార్డుకు అమెరికాలో భారీ స్పందన ఉన్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో తాజాగా గోల్డ్ కార్డుకు సంబంధించిన ఫస్ట్ లుక్‌ను అధ్యక్షుడు విడుదల చేశారు. ట్రంప్ చిత్రంతో ఉన్న ఈ గోల్డ్ కార్డును ఎయిర్‌ఫోర్స్ వన్‌లో విలేకరులతో మాట్లాడే సమయంలో చూపించారు. ఈ గోల్డ్ కార్డును 5 మిలియన్ డాలర్లు చెల్లించి ఎవరైనా సొంతం చేసుకోవచ్చని తెలిపారు. అంతేకాదు ఈ గోల్డ్ కార్డును తానే మొదట కొనుగోలు చేసినట్లు ఈ సందర్భంగా అధ్యక్షుడు ప్రకటించారు. రెండో కొనుగోలుదారు ఎవరో తనకు తెలియదని చెప్పారు. ఈ గోల్డ్ కార్డు రెండు వారాల్లో అమ్ముడ యిపోతుందని ఆశాభావం వ్యక్తంచేశారు. పౌరసత్వ కార్డుల ద్వారా వేగంగా జాతీయ ఆర్థిక సంక్షోభాన్ని కొంత వరకు తగ్గించవచ్చన్న అభిప్రాయంలో ట్రంప్ ఉన్నారు. ఈ క్రమంలో ఈబీ-5 ఇమ్మిగ్రెంట్ ఇన్వెస్టర్ వీసా ప్రోగ్రామ్ స్థానంలో గోల్డ్ కార్డు ఆఫర్లను ప్రకటించారు. ఈబీ-5 ప్రోగ్రామ్ ద్వారా అమెరికాలో పెట్టు-బడి పెట్టే విదేశీయులకు గ్రీన్ కార్డు ఇస్తారు. గోల్డ్ కార్డులను అమ్మనున్నామని, 5 మిలియన్ల డాలర్లకే ఆ కార్డును ఇవ్వనున్నట్లు- ట్రంప్ ఈ ఏడాది ఫిబ్రవరిలో ప్రకటించారు. ట్రంప్ ప్రకటనతో ఈ గోల్డ్ కార్డులకు భారీ గిరాకీ ఉన్నట్లు తెలుస్తోంది. కేవలం ఒక్కరోజులోనే ఏకంగా 1,000 గోల్డ్ కార్డులు విక్రయించినట్లు వాణిజ్యశాఖ మంత్రి హోవర్డ్ లుట్నిక్ ఇటీ-వలే వెల్లడించారు. వీటి ద్వారా దాదాపు 5 బిలియన్ డాలర్లు సేకరించినట్లు- తెలిపారు. 'ప్రపంచ వ్యాప్తంగా 37 మిలియన్ల మందికి గోల్డ్ కార్డును కొనుగోలు చేయగల సామర్థం ఉంది. ఒక మిలియన్ మంది వీటిని కొనుగోలు చేస్తారని అధ్యక్షుడు ట్రంప్ భావిస్తున్నారు. వీటిద్వారా 5 ట్రిలియన్ డాలర్లు సేకరించే అవకాశం ఉంది' అని లుట్నిక్ పేర్కొన్నారు. అసలు ఈ గోల్డ్ కార్డు ప్రవేశపెట్టాలన్న ఆలోచన ఎవరిదన్న ప్రశ్నకు బదులిస్తూ.. అధ్యక్షుడు ట్రంప్‌దే అని బదులిచ్చారు. 'పెట్టుబడిదారు జాన్ పాల్సన్‌తో జరిగిన సమావేశంలో ట్రంప్ మదిలో నుంచి వచ్చిన ఆలోచన ఇది. అధ్యక్షుడి ఆలోచనను అమలు చేయడమే నా బాధ్యత. ఇందుకోసం నా వద్ద ప్రణాళిక ఉంది' అని చెప్పుకొచ్చారు. ఇకపోతే అమెరికా వలస విధానాల్ని మరింత కఠినతరం చేస్తూ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకుంటున్న నిర్ణయాలు వలసదారులను ఆందోళనకు గురిచేస్తున్నాయి. స్వదేశానికి వెళ్తే.. తిరిగి అమెరికాకు రానిస్తారా? లేదా? అన్నదానిపై హెచ్1బీ వీసాదారులలో అనుమానాలు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో మైక్రోసాఫ్ట్, గూగుల్, అమెజాన్ వంటి ప్రఖ్యాత టెక్ కంపెనీలు అప్రమత్తమయ్యాయి. తమ కంపెనీల్లో పనిచేస్తున్న హెచ్1బీ వీసాదారులను అప్రమత్తం చేస్తూ.. దేశాన్ని వీడొద్దని సూచించాయి. మళ్లీ అమెరికాకు తిరిగిరావడానికి అనుమతి ఉంటుందో? లేదోననే అనుమానాలు ఉన్నందున.. ఈ హెచ్చరికలు జారీచేస్తున్నట్టు సదరు కంపెనీలు పేర్కొన్నాయి. అమెరికాను వీడొద్దంటూ ఆయా ఐటీ కంపెనీలు తమ సిబ్బందికి ఇప్పటికే సూచించాయి. దీంతో భారత్ ప్రయాణాన్ని రద్దు చేసుకున్నట్టు పలువురు హెచ్1 బీ వీసాదార్లు చెప్పినట్టు 'వాషింగ్టన్ పోస్ట్' కథనం పేర్కొన్నది. ఒకవేళ చట్టాన్ని మార్చితే, వలసదార్ల పిల్లల పౌరసత్వం అగమ్యగోచరంగా మారేట్టు ఉందని ఒకరు వాపోయారని వార్తా కథనం తెలిపింది.

## హిందువుల రక్షణపై దృష్టి పెట్టండి

(మొదటి తరువాయి)

వచ్చిన తర్వాత తొలిసారి మహ్మద్ యూనస్, భారత ప్రధాని నరేంద్రమోడీతో భేటీ అయ్యారు. థాయ్‌లాండ్ బ్యాంకాక్‌లో 6వ బిమ్‌స్టెక్ శిఖరాగ్ర సమావేశంలో ఇరువురు నాయకులు సమావేశమయ్యారు. రెండు దేశాల మధ్య సానుకూల, నిర్మాణాత్మక సంబంధం అవసరారన్ని ప్రధాని మోడీ యూనస్‌కి తెలియజేశారు. అదే సమయంలో పర్యావరణాన్ని దెబ్బతీసే విధంగా మాట్లాడటాన్ని నివారించాలని కోరారని విదేశాంగ మంత్రి విక్రమ్ మిస్రీ విలేకరుల సమావేశంలో చెప్పారు. భారతదేశంలోని ఈశాన్య రాష్ట్రాల గురించి యూనస్ వ్యాఖ్యలు చేసిన కొన్ని రోజుల తర్వాత ప్రధాని మోడీ నుంచి యూనస్‌కి హెచ్చరిక లాంటి సూచన రావడం గమనార్హం. ఇటీవల ఈశాన్య రాష్ట్రాలలోకి మీ ప్రభావాన్ని విస్తరించాలని చైనాను యూనస్ కోరుతున్న వ్యాఖ్యలు వైరల్‌గా మారాయి. యూనస్ తీరుపై భారత్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. తాజాగా, మోడీ-యూనస్ భేటీలో బంగ్లాదేశ్‌తో ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేయడానికి భారత్ నిబద్ధతను ప్రధాని మోడీ పునరుద్ఘాటించారు. గతేడాది షేక్ హసీనా పదవి నుంచి దిగిపోయినప్పటి నుంచి రెండు దేశాల మధ్య సంబంధాలు అంతంత మాత్రంగానే ఉన్నాయి. బంగ్లాదేశ్ వ్యాప్తంగా హిందువులు, ఇతర మైనారిటీలపై దాడులు జరిగాయి. ఈ దాడుల పట్ల భారత్ తన అభ్యంతరాన్ని బంగ్లాదేశ్‌కి తెలిపింది. దాడులను అడ్డుకోవాలని సూచించింది. ఈ భేటీలో ప్రజాస్వామ్య, స్థిరమైన, శాంతియుత, ప్రగతిశీల, సమ్మిళిత బంగ్లాదేశ్‌కు భారతదేశం మద్దతు ఇస్తుందని ప్రధాని మోదీ పునరుద్ఘాటించారు. బంగ్లాదేశ్‌తో సానుకూల మరియు నిర్మాణాత్మక సంబంధాన్ని ఏర్పరచుకోవాలనే భారతదేశం ఆకాంక్షను ప్రొఫెసర్ యూనస్ నొక్కిచెప్పారని మిస్రి అన్నారు. సరిహద్దు భద్రతపై ఇద్దరు నేతలు చర్చించారు.

## వక్ఫ్ బిల్లు ఆమోదంపై ప్రధాని హర్షం

(మొదటి తరువాయి)

అనంతరం లోక్‌సభ ఆమోదించగా, గురువారం కూడా రాజ్యసభలో 12 గంటల పాటు చర్చించిన తరవాత బిల్లు ఆమోదం పొందింది. దీనిపై తాజాగా ప్రధాని మోదీ స్పందించారు. ఇదో చరిత్రాత్మక మలుపు అని హర్షం వ్యక్తంచేశారు. కొన్ని దశాబ్దాలుగా వక్ఫ్ వ్యవస్థలో పారదర్శకత, జవాబుదారీతనం లోపించిందని పేర్కొన్న ఆయన.. తాజా బిల్లుతో ఇన్నాళ్లూ అట్టడుగున ఉండిపోయిన వర్గాలకు మేలు చేకూరుతుందని వ్యాఖ్యానించారు. వారి గళం వినిపించే అవకాశం దక్కుతుందని పేర్కొన్నారు. గత కొన్ని దశాబ్దాలుగా వక్ఫ్ వ్యవస్థలో జవాబుదారీతనం, పారదర్శకత లోపించాయి. ముఖ్యంగా ముస్లిం మహిళలు, పేద ముస్లింల ప్రయోజనాలను దెబ్బతీసింది. ఇప్పుడు పార్లమెంట్‌లో ఆమోదం లభించడంతో వారి హక్కులకు భద్రత లభించినట్లయ్యింది. ఈ బిల్లుతో ఇప్పుడు సామాజిక న్యాయం జరిగే ఓ ఆధునిక యుగంలోకి మనం ప్రవేశిస్తున్నాం. ప్రతి పౌరుడి గౌరవానికి ప్రాధాన్యం ఇవ్వడానికి మేం కట్టు-బడి ఉన్నాం. ఇదే మార్గంలో పయనిస్తూ బలమైన, సమ్మిళిత భారత్‌ను కలిసి నిర్మిద్దామని ప్రధాని పిలుపునిచ్చారు. ప్రస్తుతం బిమ్‌స్టెక్ సదస్సు నిమిత్తం థాయ్‌లాండ్ పర్యటనలో ఉన్న ప్రధాని మోదీ దీనిపై 'ఎక్స్' వేదికగా స్పందించారు. వక్ఫ్ సవరణ బిల్లు, ముసల్మాన్ వక్ఫ్ బిల్లుకు పార్లమెంట్ ఆమోదం తెలపడం ఓ చరిత్రాత్మక మలుపు అని పేర్కొన్నారు. సామాజిక,ఆర్థిక న్యాయం, పారదర్శకత, సమ్మిళిత వృద్ధి కోసం మన సమష్టి అన్వేషణలో ఓ కీలక ఘట్టం అని అభివర్ణించారు. ఇలాంటి చట్టాల బలోపేతం కోసం సహకరించిన కమిటీ సభ్యులు, చర్చల్లో పాల్గొన్న పార్లమెంట్ సభ్యులకు కృతజ్ఞతలుతెలిపారు. ఇందులో సవరణల కోసం పార్లమెంటరీ కమిటీకి తమ విలువైన సూచనలు పంపిన పౌరులకు ప్రత్యేక ధన్యవాదాలని ప్రధాని తన పోస్ట్‌లో పేర్కొన్నారు.

## పకడ్బందీగా ఇంటర్మీడియట్ మూల్యాంకనం

(మొదటి తరువాయి)

ఎంతో పకడ్బందీగా ఈ సారి ఇంటర్మీడియట్ పరీక్షలను నిర్వహిస్తున్న ఇంటర్ బోర్డు మూల్యాంకనం విషయంలోనూ తగు చర్యలు తీసుకుంటుంది. మూల్యాంకనం విషయంలో ఇంటర్‌బోర్డు ముందస్తు పునఃపరిశీలన చేయనుంది. సాధారణంగా ఫలితాలు వచ్చిన తర్వాత మార్కులు రాలేదని, అధ్యాపకులు చేసిన తప్పిదం వల్లే తాము ఫెయిల్ అయ్యామని విద్యార్థులు ఆరోపిస్తుంటారు. ఈ నేపథ్యంలో 35 మార్కులు రాని విద్యార్థులకు సంబంధించి జవాబుపత్రాలను చీఫ్ ఎగ్జామినర్, సబ్జెక్టు నిపుణులతో ర్యాండమ్‌గా పునఃపరిశీలిస్తున్నట్లు బోర్డు వర్గాలు తాజాగా తెలిపాయి. దీంతో విద్యార్థులకు మార్కుల విషయంలో ఎలాంటి అన్యాయం జరగకుండా ఉంటుందని చెబుతున్నారు. ఈ మేరకు ఏప్రిల్ 10వ తేదీ నాటికి జవాబుపత్రాల మూల్యాంకనం పూర్తికానుండగా.. ఎప్పటికప్పుడు విద్యార్థుల జవాబు పత్రాలను అధికారులు పునఃపరిశీలిస్తున్నారు. ఇక ఇంటర్మీడియట్ ఫస్ట్, సెకండ్ ఇయర్ పరీక్షల ఫలితాలను ఏప్రిల్ చివరి వారంలోగా వెల్లడించేందుకు ఇంటర్ బోర్డు ఏర్పాట్లు చేస్తుంది.

## గ్రూప్-1 నియామకాలుకు లైన్‌క్లియర్

(మొదటి తరువాయి)

కొట్టివేసింది. దివ్యాంగుల రిజర్వేషన్లకు సంబంధించి 2022లో జారీ చేసిన జీవో 55కు సవరణ తీసుకొస్తూ ఫిబ్రవరి 8న తెలంగాణ ప్రభుత్వం జీవో 29ని జారీ చేసింది. దీనిని రద్దు చేయాలని కోరుతూ గ్రూప్-1 అభ్యర్థులు సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. తాజాగా పిటిషన్ కొట్టివేతతో గ్రూప్ 1 నియామకాలకు అడ్డంకి తొలగింది. ఇప్పటికే టీజీపీఎస్సీ గ్రూప్1 జనరల్ ర్యాంకింగ్ జాబితాను విడుదల చేసింది. త్వరలో 1:2 నిష్పత్తిలో సర్టిఫికెట్ల పరిశీలన చేయనుంది.

## బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఎన్. గౌతమ్ రావు

(మొదటి తరువాయి)

బీజేపీ హైకమాండ్. ఇక్కడ ప్రాతినిధ్యం వహిస్తున్న ఎమ్మెల్సీ ఎం.ఎస్ ప్రభాకర్ పదవీకాలం మే 1తో ముగియనుంది. దీంతో కొత్త ఎమ్మెల్సీ ఎన్నికకు ఏప్రిల్ 23న పోలింగ్ జరుగనుంది. హైదరాబాద్ స్థానిక సంస్థల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికకు మార్చి 24న కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసింది. శుక్రవారం నామినేషన్ల స్వీకరణకు చివరి తేదీ. దీంతో బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా గౌతం రావు పేరును ఖరారు చేసింది హైకమాండ్. మరికాసేపట్లో గౌతం రావు నామినేషన్ దాఖలు చేయనున్నారు. ఏప్రిల్ 7న నామినేషన్ల పరిశీలన ప్రక్రియ జరుగనుండగా.. ఏప్రిల్ 9 నామినేషన్ల ఉపసంహరణకు చివరి తేదీ. ఇక ఏప్రిల్ 23న పోలింగ్ జరుగనుంది. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 7 గంటల వరకు పోలింగ్ నిర్వహిస్తారు. ఏప్రిల్ 25న ఫలితాలను ప్రకటించనున్నారు. హైదరాబాద్ స్థానిక సంస్థల నియోజవర్గం ఎమ్మెల్సీ ఎన్నికకు షెడ్యూల్ విడుదల కావడంతో కోడ్ అమలులోకి వచ్చింది.

## హెచ్‌సీయూ వివాదానికి చెక్ పెట్టేందుకు ప్రభుత్వం కసరత్తు

(మొదటి తరువాయి)

ఇప్పటికే ప్రభుత్వం ప్రకటన చేసిన విషయం తెలిసిందే. సీఎస్, రెవెన్యూ ,జీహెచ్ఎంసీ,అటవీ ,హెచ్ఎండీఏ ఇతర ఉన్నతాధికారులతో డిప్యూటీ సీఎం భట్టి సమావేశం అయ్యారు. ఒకటి రెండు రోజుల్లో విద్యార్థి సంఘాలు, పౌర సంఘాలు, పర్యావరణ వేత్తలతో మంత్రుల కమిటీ సమావేశం కానుంది. ఈ నెల 16 వరకు నివేదిక ఇవ్వాలని సీఎస్‌ను సుప్రీంకోర్టు ఆదేశించింది. దీంతో నివేదిక తయారీపై సీఎస్ ఫోకస్ పెట్టారు. కంచ గచ్చిబౌలిలో ఎకో పార్క్ ఏర్పాటుకు ప్రభుత్వ ఆలోచన చేస్తోంది. కంచ గచ్చిబౌలి భూముల వివాదంకు చెక్ పెట్టడంపై సర్కార్ దృష్టి సారించింది. ఈ క్రమంలోమ శుక్రవారం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో సీఎస్ శాంతి కుమారి, అటవీ,రెవెన్యూ, హెచ్ఎండిఏ సమావేశమయ్యారు. ఈ భేటీలో ప్రధానంగా కంచ గచ్చిబౌలి భూముల వివాదం భవిష్యత్ కార్యాచరణపై చర్చలు జరుపుతున్నారు. శనివారం నుంచి మంత్రుల కమిటీ జేఏసీలతో సంప్రదింపులు జరుపనుంది. ఈనెల 16 లోపు పూర్తి నివేదిక ఇవ్వాలని సీఎస్‌ను సుప్రీం కోర్టు కోరిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో నివేదిక కోసం సీఎస్ కసరత్తు మొదలుపెట్టారు. కాగా కంచ గచ్చిబౌలి భూముల విషయంలో తమ ఆదేశాలు అమలు చేయకపోతే ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వ్యక్తిగతంగా బాధ్యులవుతారని, జైలుకు వెళతారని సుప్రీం కోర్టు తీవ్రంగా వ్యాఖ్యానించింది. అక్కడే చెరువు సమీపంలో తాత్కాలికంగా నిర్మించే జైలుకు వెళ్లాల్సి ఉంటుందని, దానినే కోరుకుంటే తాము చేసేదేమీ ఉండదని, ఎవరూ సహాయం చేయలేరని హెచ్చరించింది. ఇది తీవ్రమైన అంశమని, చట్టాన్ని మీ చేతుల్లోకి తీసుకోవద్దని హెచ్చరించింది. ప్రజా ప్రతినిధుల అనర్హత పిటిషన్లను విచారించడానికి సంసిద్ధమవుతున్న జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ అగస్టీన్ జార్జి మాసిహ్ ధర్మాసనం దృష్టికి కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారాన్ని అమికస్ క్యూరీ, న్యాయవాది పరమేశ్వర్ గురువారం ఉదయం తీసుకెళ్లారు.

తరంగాలు
Tharangalu Daily News Paper
RNI. TELTEL/2022/83463

# వంగాల గ్రామంలో ఉచిత సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం

**ఆలేరు ఆర్సీ, ఏప్రిల్ 04(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం వంగాల గ్రామంలో ఉచిత సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈయొక్క కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి,రోడ్డు భవనాల శాఖ, సినిమా ఆటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మరియు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది. అనంతరం గుండాల మండలం కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ చిప్పలపల్లి సోమయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెల్ల రేషన్ కార్డు కలిగిన ప్రతి పేద కుటుంబం మంచి ఆహారం తినాలని ఆలోచనతో దొడ్డు బియ్యం వద్దు సన్న బియ్యమే ముద్దు అని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి,మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి , మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి,ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల



ఐలయ్య , ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి , జిల్లా అధ్యక్షులు అండెం సంజీవరెడ్డిలు దృఢమైన సంకల్పంతో రాష్ట్ర వ్యాప్తంగా పేద ప్రజలు ఉచిత సన్న బియ్యం తినాలని ఆలోచనతో ప్రతిష్టాత్మకంగా రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటుచేసిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు పేద ప్రజల కోసమే ఆలోచిస్తుందని ప్రజలు బాగుంటే రాష్ట్రం బాగుంటుంది. రాష్ట్రం బాగుంటే దేశం బాగుంటుంది అనే ఆలోచనతో ఈ యొక్క కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు చిప్పలపల్లి శేఖర్ , యూత్ అధ్యక్షులు చిప్పలపల్లి రాజశేఖర్, మాహిళా అధ్యక్షురాలు పోన్నగాని మంగమ్మ, సీనియర్ నాయకులు, గాయం రాజగోపాల్ రెడ్డి, యాదయ్య, చిప్పలపల్లి నరసింహ, చిప్పలపల్లి సోమన్న, చిప్పలపల్లి శ్రీను, వీరబోయిన నరసింహ, చిప్పలపల్లి బాలనర్సయ్య, కడారి శ్రీశైలం, ఎన్ఎస్ నరసింహ, కార్యకర్తలు శంకరయ్య, పుల్లయ్య, నర్సయ్య, ఎల్లయ్య, బిక్షం, కిష్టయ్య, ఉప్పలమ్మ, ఎల్లమ్మ, స్వరూప, పూర్ణ, రాములమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## కుంచెం ఆంజనేయులు కుమార్తె వివాహ వేడుకలో పాల్గొన్న తాజామాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి



**ఆలేరు ఆర్సీ, ఏప్రిల్ 04(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గంలోని దొంతిరి సోమిరెడ్డి గార్డెన్లో కుంచెం ఆంజనేయులు కుమార్తె వివాహ వేడుకలో పాల్గొన్న ఆలేరు తాజామాజీ ఎమ్మెల్యే మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి మరియు మాజీ మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పుట్ట మల్లేష్ గౌడ్, మాజీ పట్టణ అధ్యక్షుడు మొరిగాడి వెంకటేష్ గౌడ్,ఆడెపు బాలస్వామి, కొలుపుల హరినాథ్,భేతి రాములు, ఫాశికంటి శ్రీనివాస్,ఎసిరెడ్డి మహేందర్ రెడ్డి,కుతాటి అంజన్ కుమార్, చిమ్మి శివమళ్ళు, బిఆర్ఎస్ పార్టీ పట్టణ సోషల్ మీడియా కన్వీనర్లు కటకం బాలరాజ్, బాసాని ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

## తొలి పండుగ ఉగాది



**ఆలేరు ఆర్సీ, ఏప్రిల్ 04(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ కవయిత్రి పత్తిపాటి మంజుల కలం నుంచి జాలువారిన కవిత వారి మాటల్లోనే"పుడమి ఆకు పచ్చని చీర కట్టుకుని స్వా గతం సుస్వా గతం తెలుపగా వచ్చింది తొలి ఉగాది! ఇంద్రుడు మేఘ మాలికల విల్లులతో తుంపర, తుంపరులుగా చినుకుల బాణాలు విడుస్తూ.. స్వా గతం సుస్వా గతం తెలుపగా వచ్చింది తొలి ఉగాది.! పండిన కొత్త చింత పులుపు వగరు మామిడి ఉరింపులు పలుకగా భిన్న సంస్కృతులకు బహు పునాది వేస్తూ వచ్చింది తొలి ఉగాది! సంస్కృతి సంప్రదాయాలను ఒకటిగా చేసి చైత్ర మాసపు ఊసులు చెప్తూ గండు కోయిల తీయని పాటలతో స్వాగతం సుస్వాగతం పలుకగా వచ్చింది తొలి ఉగాది !పంచ భూతాలు దీవించగా చావిడలో పంచాంగ శ్రవణాలు స్వా గతం సుస్వా గతం తెలుపగా వచ్చింది తొలి ఉగాది !తెలుగు లోగిళ్లలోన మామిడి తోరణాలు, షడ్రురుచులతో ఉగాదిపచ్చడి స్వా గతం సుస్వా గతం తెలుపగా వచ్చింది తొలి ఉగాది !

## శాయిగూడెంలో ఉచిత రేషన్లో సన్నబియ్యం పంపిణీ





**ఆలేరు ఆర్సీ, ఏప్రిల్ 04(తరంగాలు):** తెలంగాణతో సహా దేశవ్యాప్తంగా ఉన్న పేదలకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రభుత్వం అదేశం మేరకు శుక్రవారం రోజు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం శాయిగూడెం గ్రామంలో ఉచితంగా రేషన్ బియ్యం (సన్నబియ్యం) పంపిణీ కార్ర్యమాన్ని బూరుగుపల్లి మౌనిక డీలర్ ఆధ్వర్యంలో గ్రామస్థులకు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా శాయిగూడెం బీజేపీ పార్టీ అధ్యక్షుడు బైరి మహేందర్ గౌడ్ మాట్లాడుతూ మన దేశ ప్రధాని మోడీ ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఉచిత రేషన్ సన్న బియ్యం కార్యక్రమం పేదలకు ఇస్తున్న ప్రతి కిలో బియ్యం మీద కేంద్ర ప్రభుత్వం అక్షరాల చేస్తున్న ఖర్చు రూ. 40లు. తెలంగాణలోని పేదల కోసం ఏడాదికి కేంద్ర ప్రభుత్వం రూ. 10వేల కోట్లు ఖర్చు చేస్తున్నది. కేంద్ర ప్రభుత్వం తెలంగాణలోని పేదలందరికీ ఉచితంగా రేషన్ బియ్యం ఇస్తున్న విషయాన్ని ప్రజలు గుర్తించాలని విజ్ఞప్తి చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో శాయిగూడెం మాజీ వార్డ్ మెంబర్ బైరి నరసయ్య గౌడ్, బిజెపి పార్టీ గ్రామ ప్రధాన కార్యదర్శి కుండె గణేష్, బీజేవైఎం అధ్యక్షుడు చింతకింది శ్రీధర్, గ్రామ కార్యదర్శి ప్యారపు శివకుమార్ మరియు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## 25 లక్షలతో ఇంద్రానగర్ కాలనీ కి ప్రధాన రోడ్డు పనులు ప్రారంభం

### కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్



**కల్వకుర్తి.ఏప్రిల్ 4.తరంగాలు ప్రతినిధి** కల్వకుర్తి పట్టణంలోని ఇంద్రానగర్ కాలనీలో ఈరోజు కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ 25 లక్షలతో ఇంద్ర నగర్ కమాన్ నుంచి 18 ఫీట్ల వెడల్పు 220 మీటర్ల పొడవు.సి.సి.రోడ్డునుప్రారంభించడానికి ఈరోజు కల్వకుర్తి మున్సిపాలిటీ అధికారులతో కలిసి పరిశీలించడం జరిగింది.సి.సి.రోడ్డు పనులను త్వరలోనే నాణ్యతతో పూర్తి చేయాలని అధికారులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కల్వకుర్తి పట్టణ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి.శానవాజ్ ఖాన్. మార్కెట్ డైరెక్టర్ రమాకాంత్. మాజీ కౌన్సిలర్ పద్మ చిన్న. సిత్తారి శీను. గోవింద్ ఆంజనేయులు. షాకేర్. పోలాప్రవీణ్ కుమార్.రామరాజు. మన్సూర్. పాండురంగారెడ్డి ఇంద్రానగర్ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు

## దుర్గమ్మ తల్లి గుడికి 30 వేల 116ల విరాళం తరాల అర్చన వీరేష్ యాదవ్



**కేసముద్రం, ఏప్రిల్ 04, (తరంగాలు)** కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని బ్రహ్మంగారి తండాలో నిర్మిస్తున్న దుర్గమ్మ తల్లి గుడి నిర్మాణంలో భాగంగా తన వంతు సహాయం కేసముద్రం కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు తరాల అర్చన వీరేష్ యాదవ్ 30116 రూపాయలు విరాళంగా ఆలయ కమిటీ సభ్యులకు అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు ప్రభ రాణి,ఉప్పలయ్య,ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు..

## అధైర్యపడకండి ఆదుకుంటాం









### నష్టపోయిన పంట పొలాలు మామిడి తోటలను సందర్శించి ఆదుకుంటామని రైతులకు భరోసా ఇచ్చిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

**ఆలేరు ఆర్సీ, ఏప్రిల్04(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలంలో గురువారం రోజు సాయంత్రం కురిసిన ఆకాల వర్షానికి అతలకుతులం అయిన వ్యవసాయ పంటలను,మామిడి తోటలను శుక్రవారం రోజు ఉదయం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్ బీర్ల అయిలయ్య సందర్శించారు. ఈ అకాల వర్షం వల్ల వ్యవసాయ పంటలు దెబ్బతిన్నాయి,వడ్లు, మామిడితోటల్లో మామిడి కాయలు నెలరాలాయి, దీంతో ఆ రైతులను ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ఓదార్చారు. వారి పంట పొలాలను మామిడి తోటలో కలయ తిరుగుతూ సందర్శించి ప్రభుత్వం వైపున ,తాను అండగా ఉంటామని ధీమా అందిచారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య కలెక్టర్ హనుమంతరావుకి చరవాణి ద్వారా రైతుల ఆవేదనను తెలిపారు.నష్టపోయిన వివరాలు సేకరించి, నష్టపరిహారం అందిచాలని తెలిపారు.ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మాట్లాడుతూ గురువారం కురిసిన వర్షాలకు తుర్కపల్లి మండలంలో భారీగా నష్టము వాటిల్లిందని తెలిపారు. దయ్యం బండ ,తుర్కపల్లి, మంచి రోని మామిళ్ల గ్రామాల్లో,పంట పొలాలు,మామిడి తోటల్లో తీవ్ర నష్టం జరగటం బాధాకరమన్నారు. కలెక్టర్ కి, సంబంధించిన అధికారులు నష్ట పోయిన పంటను అంచనా వేసి అధికారులు ప్రభుత్వానికి రిపోర్టు అందిచాలని తెలిపారు.ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్లి నష్టపోయిన రైతులకు నష్టపరిహారాన్ని అందించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎమ్మెల్యే వెంట మధుసుదన్ రెడ్డి, ఎమ్మార్వో దేశ్య, ఎంపిడిఓ జాన్సీ లక్ష్మీ భాయ్, విద్యుత్ శాఖ ఏఈ బిక్షపతి, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ గ్రంథాలయ చైర్మన్ డా. అమరేందర్ గౌడ్ జన్మదిన వేడుకలు

**పలువురు పాల్గొని శుభాకాంక్షలు తెలిపిన నాయకులు**





**ఆలేరు ఆర్సీ, ఏప్రిల్04(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ డాక్టర్ జడల అమరేందర్ గౌడ్ జన్మదినం సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు జె వై జి ఫౌండేషన్ అధినేత జడల యశిల్ గౌడ్ ఆధ్వర్యంలో భువనగిరి పట్టణంలోని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ మరియు టేకుల సోమవారం గ్రామంలో గల ఓల్డ్ ఏజ్ హొమ్ అనాధ ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం పట్టణంలోని పాత బస్టాండ్ సమీపంలో చలివేంద్ర కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా యషీల్ గౌడ్ మాట్లాడుతూ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు రాసాల లింగ స్వామి, షేక్ సయ్యద్, ఎర్రసాని సాయి, శ్రీరాం శరత్, వనగంటి వెంకటేష్, అభి, భాను, కార్యకర్తలు,అభిమానులు శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యకారులకు అండగా ఇందిరమ్మ ప్రభుత్వం






**–రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి**

**ఖమ్మం జిల్లా బ్యూరో ఏప్రిల్ 04(తరంగాలు) ఖమ్మం:**

మత్స్యకారులకు అండగా ఇందిరమ్మ ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర రెవెన్యూ,హౌజింగ్,సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. శుక్రవారం మంత్రి కూసుమంచి లోని తన క్యాంపు కార్యాలయంలో గిరిజన మత్స్యకారులకు వలలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... మత్స్యకారులకు అండగా ఇందిరమ్మ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. భారతీయ వ్యవసాయ పరిశోధనా మండలి,న్యూ ఢిల్లీ ఆర్థిక సహాయంతో,ఖమ్మం జిల్లా మత్స్యకార గిరిజనుల అభివృద్ధి కొరకు పాలేరు మత్స్య పరిశోధన స్థానంలో 3 రోజుల శిక్షణ తో పాటు,వారి ఆర్థిక అభివృద్ధి,చేపల పట్టుబడి కోసం వలలు తదితర సామాగ్రి కలిపి ఒక్కొక్కరికి 8 వేల 500 రూపాయల విలువ చేసే సామాగ్రి చొప్పున 50 మంది గిరిజన మత్స్యకారులకు మంత్రి అందజేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఇందిరమ్మప్రభుత్వం ప్రతి పేద కుటుంబానికి అన్ని రకాలుగా అండదండలుగా ఉంటుందని అన్నారు. దివ్యాంగులకు మూడు చక్రాల వాహనాలు అందజేశారు. దివ్యాంగ సోదరులకు గతంలోనే మూడు చక్రాల వాహనాలు పంపిణీ చేశామని,ఇది నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని రాష్ట్రంలోని దివ్యాంగులందరికీ వాహనాలు భవిష్యత్తులో అందిస్తుందని అన్నారు. అనంతరం కూసుమంచిలో 35 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న విద్యుత్ శాఖ రెవెన్యూ కార్యాలయ భవన నిర్మాణానికి మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ సిఇ రాజు చౌహాన్, ఆపరేషన్ సర్కిల్ ఎస్ఇ ఈ.శ్రీనివాస చారి, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు,పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, జిల్లా మత్స్య శాఖ అధికారి శివప్రసాద్, విద్యుత్ శాఖ డిఇ లు సిహెచ్. నాగేశ్వరరావు, హీరాలాల్, ప్రజాప్రతినిధులు, అధికారులు,తదితరులు పాల్గొన్నారు.


# వక్ఫ్ బోర్డు బిల్లు ప్రవేశపెట్టిన ఏ నాయకుని ముస్లిం జేఏసీ క్షమించదు



**కల్వకుర్తి ఏప్రిల్ 4 తరంగాలు ప్రతినిధి**

ఆమోదం పొందిన వక్ఫ్ బిల్లును వెంటనే రద్దు చేయాలి పేద ముస్లీంలకు దక్కాల్సిన వక్ఫ్ బోర్డు ఆస్తులను పెట్టుబడిదారుల కట్టబడేందుకు కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ బిల్లును తెరపైకి తీసుకువచ్చి పార్లమెంట్ లో ఆమోదింపజేసిందని వెంటనే వక్ఫ్ బిల్లును రద్దు చేయాలని వక్ఫ్ బచావో కల్వకుర్తి నియోజకవర్గ కోఆర్డినేటర్స్ సయ్యద్ మసూద్,షేక్ ఏజాస్,జహీర్, అబ్దుల్ ఖాదర్, మోక్తదర్,లు పేర్కొన్నారు. శుక్రవారం ప్రార్థనల అనంతరం కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వ తీరును నిరసిస్తూ కల్వకుర్తి పట్టణంలోని జామా మసీదు నుండి వక్ఫ్ బచావో కల్వకుర్తి నియోజకవర్గ కోఆర్డినేటర్ల ఆధ్వర్యంలో ముస్లీం మత గురువులు,యువకులు మహబూబ్ నగర్ చౌరస్తా వరకు పెద్దఎత్తున నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్లీం యువకులు రోడ్డుపై బైఠాయించి పార్లమెంట్ లో ఆమోదం పొందిన వక్ఫ్ బిల్లును కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం ఎన్డీఏ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేసి ప్రధాని నరేంద్ర మోడీ,కేంద్ర హొంమంత్రి అమిత్ షా,ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, బీహార్ సీఎం నితీష్ కుమార్, కేంద్ర మంత్రి చిరాగ్ పాశ్వాన్,ల దిష్టిబొమ్మలను దహనం చేశారు. అనంతరం ఎన్డీఏ ప్రభుత్వం వక్ఫ్ బిల్లును రద్దు చేయాలని కోరుతూ వక్ఫ్ బచావో కల్వకుర్తి నియోజకవర్గ కోఆర్డినేటర్లు పట్టణంలోని రాజస్వ మండల అధికారి కార్యాలయంలో ఆర్డీఓ శ్రీనునాయక్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వక్ఫ్ బిల్లు ఆమోదం పొందడం వల్ల మత స్వేచ్ఛ సమానత్వానికి హామీ ఇచ్చే రాజ్యాంగంలోని 14,25, 26 ఆర్టికల్స్ ఉల్లంఘనతో పాటు మతపరమైన స్వేచ్ఛలో జోక్యం చేసుకోవడం ముస్లీంల రాజ్యాంగ హక్కులను ఉల్లంఘించడమే అవుతుందని అన్నారు. వక్ఫ్ బిల్లు చట్టరూపం దాల్చినట్లయితే మసీదులు, ఈద్గాలు,దర్గాలు,అషూర్ ఖానాలు,స్మశాన వాటికలు వంటి మతపరపైన ప్రదేశాలతో సహా వక్ఫ్ ఆస్తులకు తీవ్ర ముప్పు ఏర్పడుతుందని పేర్కొన్నారు. కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం వక్ఫ్ బోర్డుల అధికారాన్ని నిర్వీర్యం చేయడంతో వక్ఫ్ ఆస్తులను కబ్జాదారులకు రెగ్యులర్ చేసుకోవడానికి మార్గం సుగమం చేస్తుందని మండిపడ్డారు. వక్ఫ్ బిల్లును ప్రస్తుత ప్రతిపక్ష ఇండియా కూటమినేతలు,ముస్లీం పర్సనల్ లా బోర్డుతో పాటు దేశంలోని వివిధ ముస్లీం సంఘాలు,ప్రజా మేధావి సంఘాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయని అన్నారు. పార్లమెంట్ లో ఆమోద ముద్రపడ్డ వక్ఫ్ బిల్లును కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో మత గురువులు వకీల్ మౌలానా, ఓవైజ్ మౌలానా,అమీర్ మౌలానా,లతో పాటు వక్ఫ్ బచావో కల్వకుర్తి కమిటీ సభ్యులు పప్పు,మక్బూల్, విక్కీ, హజి,ఖాదర్,సోఫీ, సలాం, సోహెల్, ఆరీఫ్, అఖిల్, ఖదీర్,షారూక్ ఖాన్, అబుబాకర్,తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారిని ఆశీర్వదించిన బిఆర్ఎస్ నాయకులు



**గణపురం ఏప్రిల్ 04 తరంగాలు:** గణపురం మండల కేంద్రానికి చెందిన తిక్క రాణి ,సంపత్ ల కుమార్తె నూతన వస్త్ర, ఫల పుష్పాలంకరణ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పాల్గొని చిన్నారి లితపస్వి" ని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మోతే కర్ణాకర్ రెడ్డి, మాజీ పిఎసిఎస్ ఛైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి, మాజీ ఎంపీటీసీ మంద అశోక్ రెడ్డి,మాజీ సర్పంచ్ కట్ల శంకర్, నాయకులు బత్తిని శివశంకర్ గౌడ్, తంగళ్లపల్లి వెంకన్న, తదితరులు పాల్గోన్నారు.

# ఖమ్మం గాంధీ చౌక్ లో ట్రాఫిక్ కష్టాలు

**పట్టించుకోని ట్రాఫిక్ పోలీసులు**

**రాత్రులు దిగుమతి చేయవలసిన పెద్ద పెద్ద లోడ్లు**

**పగటిపూట దిగుమతులు, ట్రాఫిక్ కష్టాలు**



**ఖమ్మం జిల్లా బ్యూరో :ఏప్రిల్ 4(తరంగాలు)**

ఖమ్మం గాంధీ చౌక్ : ప్రతిరోజు కూడా ఖమ్మం గాంధీచౌక్ లో వాహనదారులకు ట్రాఫిక్ కష్టాలు తీరడం లేదు. ట్రాఫిక్ పోలీసులు కూడా పట్టించుకోని పరిస్థితి ఏర్పడింది. రాత్రి పూట దిగుమతి చేయవలసిన పెద్ద పెద్ద లోడ్ లు యదేచ్ఛగా పగటిపూట దిగుమతులు చేయడంతో ట్రాఫిక్ కష్టాలు పెరుగుతూ ఉన్నాయి. వాహనదారులు ఎంతో ఇబ్బంది పడుతున్నారు. అసలే ఎండాకాలం ఎండలు మండిపోతున్న ఈ తరుణంలో ట్రాఫిక్ జామ్ అయితే చాలు గంటలు గంటలు నిలబడవలసిన పరిస్థితి నెలకొంటుంది. పెద్ద పెద్ద లోడ్ లు పక్కన పెట్టుకొని, ఆటో డ్రైవర్లు బ్రతుకుతెరువు కొరకు పక్కన ఆపి కిరాయిలు అడుగుతున్న సమయంలో ట్రాఫిక్ పోలీసులు జులుం చేసే పరిస్థితులు కూడా ఏర్పడుతున్నాయి. పెద్ద పెద్ద లారీలు కనబడని ట్రాఫిక్ పోలీస్ లకు చిన్న ఆటోలు ఎలాగో కనబడుతున్నాయో ఏమో వారికే తెలియాలి. ఇదే క్రమంలో వాహనదారులు కూడా ట్రాఫిక్ అంతరాయాలు తొలగించి వాహనదారులకు ట్రాఫిక్ కష్టాలు తీర్చాలని వాహనదారులు ఖమ్మం సిపి సునీల్ దత్ ని కోరుకుంటున్నారు.

# పీఎం గరిబ్ కల్యాణ్ అన్న యోజన లబ్ధిదారులకు ఉచితంగా సన్న బియ్యం పంపిణీ.

**ప్రధాన మంత్రి ఫోటో లేని రేషన్ డీలర్ల షాపుల పైన చర్యలు తీసుకోవాలి.**



**పాలేరు ఆర్సీ 04ఎప్రిల్ (తరంగాలు).**

కూసుమంచి మండలం కేంద్రంలో ఉన్న రేషన్ దుకాణాలను పరిశీలించి, లబ్దిదారులను రేషన్ బియ్యం ను పంపిణీ చేయటం జరిగినది. ఈ సందర్భముగా గుండా ఉపెందర్ రేడ్డి , లబ్ధిదారుల తో మాట్లాడుతూ మోడి నేతృత్వంలో ని కేంద్ర ప్రభుత్వము పేద ప్రజలకు ఆకలితో ఎవరూ కూడ పస్తులు ఉండకూడదు అని, ఉచితంగా సన్న బియ్యం ఒక్కొక్క వ్యక్తికి ఐదు కేజీల చొప్పున ఇస్తుంది. దాదాపు ఒక్కొక్క కేజీ కు నలభై రూపాయల వరకు ఖర్చు చేస్తుంది. ఈ విధంగా దేశంలో దాదాపు ఎనభై కోట్ల మంది ప్రజలకు ప్రతి నెల రేషన్ డీలర్ల ద్వారా అత్యంత పారదర్శకంగా ప్రధాన మంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన పథకం ద్వారా వందశాతం డిజిటలైజేషన్, ఇ పి ఒ ఎస్ .యంత్రాల ద్వారా ఉచితంగా రేషన్ బియ్యం పంపిణీ చేస్తుంది.కాని రాష్ట్ర ప్రభుత్వం తన వంతు గా మరొక ఐదు కేజీల బియ్యం ను పంపిణీ చేయవలసినప్పటికి , కేవలం అదనంగా ఒక కేజి బియ్యం మాత్రమే ఇస్తూ చేతులు దులుపుకుంటున్నారు. పైగా మొత్తం ఖర్చు కాంగ్రెస్ ప్రభుత్వం భరిస్తున్నట్లు లబ్దిదారులను తప్పుదోవ పట్టిస్తున్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి కేంద్ర ప్రభుత్వము ఇస్తున్న ఐదు కేజీల ఉచిత బియ్యం కు అదనంగా మరొక ఐదు కేజీల ఉచిత బియ్యం ను అందించాలని డిమాండ్ చేస్తున్నాము. తెలంగాణా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం తామే ప్రజలకు సన్న బియ్యం అందిస్తున్నాము. అంటూ మాయ మాటలతో లబ్దిదారులను తప్పుదోవ పట్టిస్తున్నారు ఎంతో ప్రతిష్టాత్మకంగా మోడీ నేతృత్వంలో ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధాన మంత్రి గరీబ్ కల్యాణ్ అన్న యోజన పథకం అమలు లో కొంతమంది రేషన్ దుకాణదారులు మోడీ ఫోటో లేకుండా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల వ్యవహరిస్తున్నారు. అట్టి రేషన్ డీలర్ల పైన తక్షణ చర్యలు తీసుకోవాలని, అట్టి రేషన్ డీలర్ల లైసెన్సులు రద్దు చేయాలి, త్వరలో భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వర రావు నేతృత్వంలో కలెక్టరు ని కలసి ఫిర్యాదు చేస్తాము. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గడ్డం వెంకటేశ్వర్లు, మంద చంద్రశేఖర్ గౌడ్ పిట్టల వేణు ,నవీన్ తదితరులు పాల్గొన్నారు...

# ఉత్తమ మోటివేషనల్ స్పీకర్,ట్రైనర్ గా సర్టిఫికెట్ పొందిన కరకాల సుదర్శన్





**ఆలేరు ఆర్సీ, ఏప్రిల్ 04(తరంగాలు):** ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ వారి ఆధ్వర్యంలో సికింద్రాబాద్ లోని హోటల్ గ్రాండ్ మినార్వ లో తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ వ్యక్తుల నైపుణ్యతకు సంబంధించిన 50 రోజుల ఆన్ లైన్ మరియు రెండు రోజుల ఆఫ్ లైన్ సెషన్ ట్రైన్ ది ట్రైనర్ శిక్షణ అనంతరం అత్యుత్తమ ప్రతిభ కనబరిచి మొదటి స్థానంలో నిలిచిన తెలంగాణ భువనగిరి పట్టణానికి చెందిన ఎల్ఐసి లో చీఫ్ లైఫ్ ఇన్సూరెన్స్ అడ్వైజర్ గా విధులు నిర్వహిస్తున్నటువంటి కరకాల సుదర్శన్ కు ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ అధినేత, ఫౌండర్, మోటివేషనల్ స్పీకర్ డాక్టర్ గంప నాగేశ్వరరావు చేతుల మీదుగా సర్టిఫికెట్ తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సినీ నటుడు, వక్త, రచయిత, మోటివేషనల్ స్పీకర్ కె.వి ప్రదీప్ తో పాటు ఇంపాక్ట్ నేషనల్ సెక్రెటరీ రామచంద్రుడు, నేషనల్ వైస్ ప్రెసిడెంట్ కే మాధవి, ఎల్ రమేష్, మహేందర్,వి వి రమణ, విజయ్, శివ మెంటార్స్ కో మెంటర్స్ పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా కరకాల సుదర్శన్ మాట్లాడుతూ నేటి సమాజంలో చాలా మంది యువతీ, యువకులు విద్యార్థి దశలో వారి యొక్క జీవిత లక్ష్యాలను ఎంచుకోవడంలో ఇబ్బంది పడుతున్నారని వాళ్లకు తెలియకుండా వాళ్లలో ఉన్నటువంటి సృజనాత్మకతను వెలికితీయడానికి టైం మేనేజ్మెంట్, గోల్ సెట్టింగ్, పర్సనాలిటీ డెవలప్మెంట్ కు సంబంధించిన శిక్షణ తరగతులు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో, కళాశాలలో మున్ముందు నిర్వహిస్తామని, సమాజంలో నెలకొన్నటువంటి బాల్యవివాహాలు మహిళలపై అత్యాచారాలు ఇవిటీజింగ్, డ్రగ్స్ తదితర అభివృద్ధికి నిరోధక అంశాలపై అవగాహన కల్పించి విద్యార్థులను, ప్రజల్ని చైతన్యవంతుల్ని చేసే దిశగా ప్రస్తుతం నేటి యువత సెల్ ఫోన్లకు బానిసలు అయ్యారని మత్తు పదార్థాలకు బానిసలై అసాంఘిక చర్యలకు పాల్పడుతున్నారని, అలాంటి వారిని భౌతికంగా దండించడానికి బదులు మానసికంగా మార్చేందుకు ఆర్ట్ ఆఫ్ పేరేంటి అనే వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టి యువతను సన్మార్గంలో నడిపే దిశగా ఈ క్లాసుల్లో శిక్షణ మాకు శిక్షణ ఇవ్వడం జరిగింది. మాకు ఈ శిక్షణ కాలంలో సహకరించినటువంటి మా టీం మెంటార్స్ కోమెంటార్స్ అందరికీ కూడా పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.మా ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ సంస్థ స్వచ్ఛందంగా పని చేస్తుందని తెలంగాణ పాఠశాలల, కళాశాల యజమాన్యం మా సేవలను ఎప్పుడైనా ఉపయోగించుకోవచ్చని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది.కరకాల సుదర్శన్ ఇంపాక్ట్ సర్టిఫై ట్రేట్నర్ మోటివేటర్ భువనగిరి .

# పలు కార్యక్రమాలలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య









**ఆలేరు ఆర్సీ, ఏప్రిల్ 04(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు ఎం మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో ఇందిరమ్మ మోడల్ హౌస్ కు శంకుస్థాపన చేసి స్థానిక రాం నగర్ కాలనీ లో రేషన్ షాప్ వద్ద సన్న బియ్యం పంపిణి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరు అయిన ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల అయిలయ్య నాయకులకు కార్యకర్తలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం అనంతరం మండలంలోని పల్లెర్ల లింగరాజు పల్లి గ్రామాలలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల్లో దళారులకు ధాన్యం విక్రయించి నష్టపోవద్దని, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వి లావణ్య, ఎంపిడిఓ జె రాములు నాయక్,ఎస్సై కృష్ణయ్య,సోసైటీ చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డి, సోసైటీ సిఈఓ యాస కిరణ్ రెడ్డి,మండల కాంగ్రెసు పార్టీ అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి, కార్యనిర్వాహక అధ్యక్షుడు ముద్దసాని సిద్దయ్య గౌడ్,ఆత్మకూరు(ఎం)పట్టణ అధ్యక్షుడు పోతగాని మల్లేశం గౌడ్,తాజామాజీ జడ్పీటీసీ కొడిత్యాల నరేందర్ గుప్తా, మాజీ ఎంపిటిసిలు, మాజీ సర్పంచ్లు, సోసైటీ డైరెక్టర్లు, కాంగ్రెసు పార్టీ నాయకులు,గ్రామస్తులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# గుండూరు గ్రామంలో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారామృతుడు కుటుంబానికి ఆర్థిక సహాయం



**కల్వకుర్తి. ఏప్రిల్ 4. తరంగాలు ప్రతినిధి** కల్వకుర్తి నియోజకవర్గం, కల్వకుర్తి మండలంలోని గుండూరు గ్రామానికి చెందిన బోడ బీరప్ప అనారోగ్యంతో చనిపోయిన విషయాన్ని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ,కార్మిక సంఘం అధ్యక్షుడు సూర్య ప్రకాష్ రావు ఆధ్వర్యంలో మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ & ఉప్పల చారిటబుల్ ట్రస్టు చైర్మన్ ఉప్పల వెంకటేష్ సహకారంతో మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం అధ్యక్షుడు & కౌన్సిలర్ సూర్య ప్రకాష్ రావు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు నాగేంద్రము,నాగయ్య, కృష్ణయ్య,బీరప్ప,మల్లేష్, జంగమయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆకాల వర్షానికి దెబ్బతిన్న వరి మామిడి పంటలను పరిశీలించిన బిజెపి జిల్లా అధ్యక్షుడు ఊట్కూరి అశోక్





**ఆలేరు ఆర్సీ, ఏప్రిల్ 04(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండల కేంద్రంలో గురువారం సాయంత్రం కురిసిన అకాల వర్షం కారణంగా తీవ్రంగా దెబ్బతిన్న వరి పొలాలను , మామిడి తోటలను శుక్రవారం రోజు బిజెపి జిల్లా అధ్యక్షులు ఊట్కూరి అశోక్ గౌడ్ సందర్శించి నష్టపోయిన రైతులను అధికారుల ద్వారా క్షేత్ర స్థాయిలో సర్వే చేయించి నష్టపోయిన వరి, మామిడి పంటల రైతులను ఆదుకోవాలని రాష్ట ప్రభుత్వాన్ని కోరారు.

# నూతన ఆర్ టి ఏ మెంబర్ అభి గౌడ్ కు శుభాకాంక్షలు తెలిపిన సందీప్



**జఫర్గడ్ ప్రతినిధి, ఏప్రిల్ 4, (తరంగాలు):** ఇటీవల జనగామ ఆర్ టి ఏ మెంబర్ గా ఎన్నికైన ఎన్ యస్ యు ఐ జనగామ జిల్లా అధ్యక్షులు చిలువేరు అభి గౌడ్ ని ఎన్ యస్ యు ఐ జాఫర్ గఢ్ మండల అధ్యక్షులు ఎడ్ల సందీప్ మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా అభి గౌడ్ని శాలువా తో సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఎన్ యస్ యు ఐ నాయకులు దుప్పెల్లి కార్తీక్,ఎడ్ల జీవన్ తదితరులు పాల్గొన్నారు.

# రామాజిపెట్ మాజీ సర్పంచి కొడుకు ఎంగేజ్మెంట్ కి హాజరైన మాజీమంత్రి,మాజీ ఎమ్మెల్యే



**ఆలేరు ఆర్సీ, ఏప్రిల్04(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం రామాజిపెట్ గ్రామ మాజీ సర్పంచ్, రేషన్ డీలర్ మోగిలిపాక రమేష్ కుమారుడు దేవేందర్ మరియు చింతా స్వామి కుమార్తె సుచేతల ఎంగేజ్మెంట్ కార్యక్రమానికి హాజరై ఆశీర్వదించిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు, ఆలేరు మాజీ శాసనసభ్యులు బూడిద భిక్షమయ్య గౌడ్,బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్లూరి రామచంద్రారెడ్డి,బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో బాధపడుతున్న కార్యకర్తను పరామర్శించిన ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య



**ఆలేరు ఆర్సీ, ఏప్రిల్ 04(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు ఎం మండలం లింగరాజుపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త ఇంజమూరి సాయిలు గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న సందర్భంలో విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల అయిలయ్య బాధితున్ని శుక్రవారం రోజు పరామర్శించి కుటుంబ సభ్యులకు మనోధైర్యం తెలిపారు.వీరివెంటా కాంగ్రెసు పార్టీ మండల అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి, ఆత్మకూరు పట్టణ అధ్యక్షుడు పోతగాని మల్లేశం గౌడ్, లింగరాజుపల్లి మాజీ సర్పంచ్లు, కాంగ్రెసు పార్టీ నాయకులు ఉన్నారు.

## బాధిత కుటుంబానికి భద్రత ఎక్స్‌గ్రేషియా చెక్కు అందజేత

**ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్**



**ఖమ్మం జిల్లా బ్యూరో :మార్చి 4(తరంగాలు)**
ఖమ్మం టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో భాధ్యతలు నిర్వహిస్తూ ఇటీవల మరణించిన హెడ్ కానిస్టేబుల్ బి.పాపా కుటుంబ సభ్యులకు రూ.8,00,000/భద్రత ఎక్సిగ్రేసియా చెక్కు ను శుక్రవారం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ చేతులమీదుగా అందజేశారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ...శాఖపరంగా ఎటువంటి సహాయ సహకారాలు అందించేందుకైన పోలీస్ అధికారులు అందుబాటులో వుంటారని అన్నారు.పోలీసు కుటుంబాలకు అన్ని విధాల ఆదుకుంటామన్నారు.

## మహనీయుల జయంతి సభలను విజయవంతం చేయాలి



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 04 తరంగాలు:**
కెవిపిఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఏప్రిల్ మాసంలో మహనీయుల జయంతి సభలను విజయవంత చేయాలని కుల వివక్షత వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) మహబూబాద్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు చీపిరి యాకయ్య, దుడ్డెల రామ్మూర్తి.మహబూబాబాద్ పట్టణంలోని గుండ్లకుంట, హనుమంతరావు నగర్ కాలనీలో కెవిపిఎస్ టౌన్ కమిటీ సమావేశాలు నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు చీపిరి యాకయ్య, జిల్లాకార్యదర్శి దుడ్డెలల రామ్మూర్తి పాల్గొని మాట్లాడారు. ఏప్రిల్ 5న బాబు జగజీవన్ రావు జయంతి, ఏప్రిల్ 11న మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి, ఏప్రిల్ 14న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సభలను కెవిపిఎస్ ఆధ్వర్యంలో జిల్లాలో గ్రామ గ్రామాన నిర్వహించాలని జిల్లా కమిటీ నిర్ణయించినట్లు వారు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా కుల వివక్షత వ్యతిరేక పోరాట రూపాలపై కెవిపిఎస్ అలుపెరగని పోరాటాలు నిర్వహిస్తుందని తెలిపారు. మీ అందరికీ తెలుసు రాష్ట్రవ్యాప్తంగా సంచలనం కల్పించిన మిర్యాలగూడ ప్రణయ్ హత్య కులదృహంకర హత్యగా భావించి దోషులపై న్యాయస్థానం కఠిన చర్యలు తీసుకుందని స్పష్టం చేశారు. మతాలు వేరైనా కులాలు వేరైనా మనుషులంతా సమానంగానే ఉండాలని కెవిపిఎస్ భావిస్తుందని నాయకులు ప్రభుత్వానికి తెలిపారు. ఈకార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా ప్రజలకు వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ నాయకులు మచ్చ వెంకన్న, సూర్ణపు ముత్తయ్య, పూల సురేష్, జల్లె సతీష్, కందులి రాంబాబు, పాక నాగార్జున,దుడ్డేల యుగంధర్,బొల్లంపల్లి సురేష్, వంకాయల చంటి,గార్లపాటి వివేక్, పూల ఉపేందర్, మాదాసు రాజు, తప్పెట్ల యాకన్న, శేషం చిన్ని, వేమూరి సర్వ తదితరులు పాల్గొన్నారు.

## తడిసిన మిర్చి బస్తాలను తక్షణమే కొనుగోలు చేసి గిట్టుబాటు ధర కల్పించాలి

**వ్యవసాయ మార్కెట్ ఎదురుగా జాతీయ ప్రధాన రహదారిపై రైతులతో కలిసి భారీ రాస్తారోకో నిర్వహించిన బహుజన మేధావి....డాక్టర్ వివేక్.**



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 04 తరంగాలు:**
బహుజన మేధావి డాక్టర్ వివేక్ మాట్లాడుతూ ఎద్దు ఏడ్చిన చోట వ్యవసాయం నిలబడదు. రైతు ఏడ్చిన చోట రాజ్యం నిలబడదు. అంటూ ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్ర నాయక్ కు ఫోన్ చేసి మిర్చి బస్తాలను వెంటనే కొనుగోలు చేయాలని విన్నవించారు.మార్కెట్ చైర్మన్ సుధాకర్ వచ్చి హామీ ఇవ్వడంతో రాస్తారోకో విరమణ..ధర్నా చేసిన గంటలోనే మిర్చి బస్తాలు కాంటాలు చేసి కొనుగోలు చేసిన మార్కెట్ అధికారులు.ఈ కార్యక్రమంలో ఎల్ హెచ్ పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గుగులోతు భీమా నాయక్. విష్ణు నాయక్,డి ఎస్ ఎఫ్ ఐ రాష్ట్ర నాయకులు కెలోత్ సాయి కుమార్,భూక్యా శ్రీకాంత్,గుగులోత్ సూర్య ప్రకాష్, ఎల్ ఎస్ ఓ జిల్లా అధ్యక్షులు శివ వర్మ నాయక్, ఎల్ ఎస్ ఓ నాయకులు జవహర్ లాల్, మాలోతు రమేష్, శంకర్,చంద్రశేఖర్,వినయ్,రైతులు విజయ బాయి,రవి,శ్రీను రైతుల పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామపంచాయతీలలో పనిచేస్తున్న పారిశుద్ధ కార్మికులను పర్మినెంట్ చేయాలి

**-రెండవ పిఆర్సి ని వర్తింపజేసి 18 వేలు వేతనాలు పెంచాలి**
**-సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్(సిఐటియు)జిల్లా కమిటీ సభ్యులు కొల్లూరి ఆంజనేయులు**




**ఆలేరు ఆర్సీ, ఏప్రిల్ 04(తరంగాలు):**
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామపంచాయతీలలో పారిశుద్ధ్య పనులు చేస్తున్న కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని రెండవ పిఆర్సి వర్తింపజేసి కనీస వేతనం 18 వేలుచెల్లించాలని పలు సమస్యలు పరిష్కరించాలని ఈ నెల 19వ తేదీ తర్వాత రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక సమ్మె చేపట్టనున్నట్లు సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు కొల్లూరు ఆంజనేయులు తెలిపారు. శుక్రవారం రోజున సిఐటియు మోటకొండూరు మండల కమిటీ ఆధ్వర్యంలో మోటకొండూరు మండల ప్రజా పరిషత్ అధికారి సూపరిండెంట్ డి.యశోదకి నిరవధిక సమ్మె నోటీస్ గ్రామపంచాయతీ కార్మికులతో కలసి అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పారిశుద్ధ కార్మికులు అతి తక్కువ వేతనాలతో పనిచేస్తున్నారని కార్మికులను వెట్టి చాకిరి చేయిస్తూ వారికి ఇచ్చే కనీస వేతనం సక్రమంగా సమయానికి ఇవ్వకపోవడంతో అప్పులు పుట్టక పస్తులుగా ఉండాల్సి వస్తుందని ఇబ్బందులకు గురవుతున్నారని పెండింగ్లో ఉన్న వేతనాలను చెల్లించాలని డిమాండ్ చేశారు. పంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ముఖ్యమంత్రి స్పందించి వేతనాల చెల్లింపు ప్రక్రియలు జరుగుతున్న ఇబ్బందులకు శాశ్వతమైన పరిష్కారం చేపడతామని హామీ ఇచ్చారని పంచాయతీ కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల వలె గ్రీన్ ఛానల్ ద్వారా జనవరి 2025 నుండి ప్రభుత్వమే కార్మికులకు వేతనాలు చెల్లిస్తామని ప్రకటించడం జరిగింది. కానీ ముఖ్యమంత్రి ప్రకటించిన విధంగా పంచాయతీ కార్మికుల వేతనాలపై 2025 2026 సంవత్సరానికి గాను రాష్ట్ర బడ్జెట్ లో నిధులు కేటాయించక పోవడంతో కార్మికులలో రాష్ట్ర ప్రభుత్వంపైన తీవ్ర అసంతృప్తి పెరిగిందని ఆదాయాలు ఉన్న పంచాయతీలు కూడా కార్మికులకు జీతాలు ఇవ్వకుండా నిలిపివేశారని ఇప్పటికైనా ప్రభుత్వం ట్రెజరీలలో నిలిచిపోయిన కార్మికులకు వేతనాలు అందించే విధంగా చూడాలని అన్నారు.కార్మికుల బకాయి వేతనాలను తక్షణమే విడుదల చేయాలని జీవో నెంబర్ 51 సవరించి మల్టీపర్పస్ విధానం రద్దుచేసి పాత కేటగిరీని యధావిధిగా కొనసాగించాలని వారికి ఇన్సూరెన్స్ 10 లక్షల వరకు కల్పించాలని ఈ రాష్ట్రవ్యాప్త నిరవధిక సమ్మెకు రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్న 60 వేల మంది కార్మికులు మొత్తం తమ విధులను బహిష్కరించి ప్రభుత్వానికి చెంపపెట్టుగా సమ్మెలో పాల్గొంటారని హెచ్చరించారు. సమ్మె నోటీసు అందజేసిన గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్ష కార్యదర్శులు గోసంగి పరమేశ్వర్, బోగారం వీరస్వామి, మారిపోయిన అశోక్, వంగపల్లి బాబు, కృపాకర్, ఆడెపు శ్రీధర్, బొట్ల అరుణ, వంగపల్లి ఉపేంద్ర, కొంపెల్లి ఎల్లమ్మ, బొట్ల మైసయ్య, సుదర్శన్, గణేష్, రవి, తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ షాపులకు సన్న బియ్యం రవాణా వేగవంతం చేయాలి







**-రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**
**-13 వేల కోట్లు ఖర్చు చేసి 30 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం ఉచిత సరఫరా**
**-నూతన రేషన్ కార్డు దరఖాస్తుల స్క్రూటిని వేగవంతం చేయాలి**
**-సన్న బియ్యం సరఫరాపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి ఉత్తమ్,సి.ఎస్.**

**ఖమ్మం జిల్లా బ్యూరో :ఏప్రిల్ 04(తరంగాలు) ఖమ్మం:**
రేషన్ షాపులకు సన్న బియ్యం రవాణా వేగవంతం చేయాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.శుక్రవారం హైదరాబాద్ నుంచి మంత్రి,సన్న బియ్యం సరఫరాపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారితో కలిసి జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్,అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస్ రెడ్డితో కలిసి కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ...40 రూపాయలు పైగా కిలో బియ్యానికి వెచ్చించి ప్రజలకు ఉచితంగా దొడ్డు బియ్యం సరఫరా చేశామని,చాలా పెద్ద మొత్తంలో నిధులు ఖర్చు చేసి ప్రజలకు బియ్యం సరఫరా చేస్తున్నప్పటికీ 70 నుంచి 80 శాతం వరకు ఆ బియ్యాన్ని ప్రజలు తినేవారు కాదని,రీసైక్లింగ్ ద్వారా కోళ్ల ఫారాలకు, ఇతర అవసరాలకు తరలి వెళ్లేదని తెలిపారు.మన రాష్ట్రంలో అత్యధిక జనాభా దొడ్డు బియ్యం తినడం ఆపేసారని,దీనిని గమనించి రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం ఉచితంగా సరఫరా చేసే కార్యక్రమం చేపట్టామని అన్నారు.సన్న బియ్యం సరఫరా పంపిణీ విజయవంతం అవుతుందని, పేదలు,ప్రజలు సన్న బియ్యం సంతోషంతో స్వీకరిస్తున్నారని అన్నారు.రేషన్ షాపులకు సన్న బియ్యం సరఫరా రవాణా వేగవంతం చేయాలని మంత్రి అధికారులకు సూచించారు.రవాణా కాంట్రాక్టర్లతో సమావేశం నిర్వహించి సన్న బియ్యం రవాణాపై కలెక్టర్ లు ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు.13 వేల కోట్లు ఖర్చు చేసి 30 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని రేషన్ కార్డుదారులకు ఉచితంగా పంపిణీ చేస్తున్నామని,ప్రభుత్వానికి మంచి పేరు వచ్చేలా చూడాలని అన్నారు.ఈ సందర్భంగా సీఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ...సన్న బియ్యం సరఫరా కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా విజయవంతంగా లాంచ్ చేయడం జరిగిందని,దీనికి కృషి చేసిన అధికారులకు,సిబ్బందికి ప్రత్యేక అభినందనలు తెలిపారు.సన్న బియ్యం పంపిణీ కారణంగా రేషన్ షాపుల వద్ద ఒకేసారి డిమాండ్ పెరిగి పోతున్నందున బియ్యం రవాణా వేగవంతం చేయాలని, రేషన్ షాపుల వద్ద అవసరమైన మేర బియ్యం అందుబాటులో పెట్టాలని అన్నారు.పేదల ఇంటికి సన్న బియ్యం సరఫరా అతి గొప్ప విజయమని అన్నారు.నూతన రేషన్ కార్డుల దరఖాస్తుల స్క్రూటిని వేగవంతం చేయాలని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి చందన్ కుమార్,పౌర సరఫరాల జిల్లా మేనేజర్ జి. శ్రీలత,అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారిని ఆశీర్వదించిన ఎమ్మెల్యే గండ్ర



**గణపురం ఏప్రిల్ 04 తరంగాలు:**
మండల కేంద్రానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు తిక్క రాణి సంపత్ ల కుమార్తె తపస్వి నూతన వస్త్ర అలంకరణ కార్యక్రమంలో శుక్రవారం పాల్గొని చిన్నారిని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట గణపురం సొసైటీ చైర్మన్ కన్నెబోయిన కుమార్ యాదవ్, మాజీ వైస్ ఎంపీపీ విడిదినేని అశోక్, మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండి చోటేమియా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి మామిండ్ల మల్లికార్జున్ గౌడ్, మాజీ ఎంపీటీసీ మోటపోతుల శివశంకర్ గౌడ్, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఓరుగంటి కృష్ణ గౌడ్, మోటపోతుల చందర్ గౌడ్, గుర్రం సదానందం గౌడ్, కోయిల కార్తీక్ తిక్క రాధాకృష్ణ, గంధం ఓదాకర్, తిక్క రాధాకృష్ణ పోశాల మహేష్ గౌడ్, ఆలూరి మొగిలి, తదితరులున్నారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే





**కేసముద్రం, ఏప్రిల్ 04, (తరంగాలు)**

కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలో అమీనాపురం గ్రామానికి చెందిన చిలుక సంధ్యా రెడ్డి ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి చిత్రపటానికి మహబూబాబాద్ ఎమ్మెల్యే డా. భూక్యా మురళీ నాయక్, డిసిసి అధ్యక్షులు జన్నా రెడ్డి భరత్ చందర్ రెడ్డి పూలమాలవేసి నివాళులు అర్పించారు.అలాగే కేసముద్రం మండలం ఇంటికన్నె గ్రామానికి చెందిన భూక్య రమేష్ ఇటీవల కాలంలో అనారోగ్యంతో మృతి చెందారు. కాగ ఎమ్మెల్యే వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ వారి కుటుంబాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాలు ఆదుకుంటుందని అదేవిధంగా మనో ధైర్యంతో ముందుకెళ్లాలని, ఆధైర్య పాడవద్దని ఆ కుటుంభానికి భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి, డిసిసి ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి,మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు, మాజీ జడ్పిటిసి బండారి వెంకన్న,మాజీ టీపీసీసీ సభ్యులు దాస్రు నాయక్, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బండారు దయాకర్ , కళ్లెం శ్రీనివాస్ రెడ్డి, వేముల శ్రీనివాస్ రెడ్డి, ఎలేందర్, రాంబాబు, మండల నాయకులు గ్రామ నాయకులు,మార్కెట్ డైరెక్టర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో విద్య సామర్థ్యాల పెంపుకు ఉపాధ్యాయులు కృషి చేయాలి

**రెండు రోజుల శిక్షణ కార్యక్రమంలో ఎంఈఓ ఊరుకొండ ఉప్పలయ్య**





**గణపురం ఏప్రిల్ 04 తరంగాలు:**
విద్యా వ్యవస్థలో వస్తున్న మార్పులను దృష్టిలో ఉంచుకొని విద్యార్థుల్లో విద్య సామర్థ్యాల పెంపుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని మండల విద్యాధికారి ఊరుకొండ ఉప్పలయ్య అన్నారు. పదోన్నతి పొందిన ఫిజికల్ డైరెక్టర్లకు స్కూల్ అసిస్టెంట్ సోషల్ స్కూల్ అసిస్టెంట్ ఇంగ్లీష్ సబ్జెక్టులలో పదోన్నతులు పొందిన ఉపాధ్యాయులకు జిల్లా విద్యాశాఖ ఏఎమ్ఓ కాగితపు లక్ష్మణ్ సారథ్యంలో గణపురం మండల విద్యాధికారి ఉరుగొండ ఉప్పలయ్య కోర్సు కోఆర్డినేటర్ గా గణపురం ఉన్నత పాఠశాలలో రెండు రోజులపాటు ఎస్సీఈఆర్టీ సౌజన్యంతో ఓరియంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ ఎడ్యుకేషన్ సబ్జెక్టులో డిఆర్పీలుగా సిరంగి రమేష్ ఫిజికల్ డైరెక్టర్ జెడ్ పి హెచ్ ఎస్ మహాదేవపూర్ సూదం సాంబమూర్తి ఫిజికల్ డైరెక్టర్ జెడ్ పి హెచ్ ఎస్ చిట్యాల, డిఆర్పీలుగా స్కూల్ అసిస్టెంట్ సోషల్ విభాగంలో ప్రవీణ్ కుమార్ జడ్.పి.హెచ్.ఎస్ నైన్ పాక సురేష్ కుమార్ జడ్పీహెచ్ఎస్ మడతపల్లి డిఆర్పీలుగా స్కూల్ అసిస్టెంట్ ఇంగ్లీష్ విభాగంలో జి వీరన్న జడ్పీహెచ్ఎస్ ధర్మరావుపేట బాలశౌరి రెడ్డి జడ్పీహెచ్ఎస్ జంగేడు డిఆర్పిలుగా జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో పదోన్నతులు పొందిన ఉపాధ్యాయులకు సబ్జెక్టులో నూతనంగా వచ్చిన మార్పులను విద్యార్థులకు సులభరీతిలో అర్థమయ్యేలా మెలకువలను రెండు రోజుల పాటు వివరించారు. ఫిజికల్ డైరెక్టర్ జిల్లా డిఆర్పి సూదం సాంబమూర్తి మాట్లాడుతూ వివిధ క్రీడల్లో వచ్చిన నూతన సూత్రాలను నూతన క్రీడ మెలకువలను పదోన్నతి పొందిన ఉపాధ్యాయులందరికీ ఎస్సీఈఆర్టీ వారు రూపొందించిన సిలబస్ ప్రకారం ఈ రెండు రోజులు సావధానంగా చెప్పడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్కూల్ గేమ్స్ సెక్రటరీ డి ఆర్ పి సిరంగి రమేష్ జిల్లా డివైస్ ఓ చిర్ర రఘు గణపురం ఉన్నత పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు భరత్ కుమార్ గట్టి కొప్పుల సురేష్ కుమార్ జైపాల్ గుండెల్లి రాజయ్య నూకల లింగయ్య కోసరి సరిత ప్రసాద్ సరస్వతి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# సికిల్ సెల్ అనీమియాను నివారణకు క్షేత్రస్థాయి పర్యటనలు

**సికిల్ సెల్ అనీమియాను సమాజం నుండి పాలద్రోలుటకు క్షేత్ర స్థాయిలో పని చేసే ఆరోగ్య సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించాలనీ ......జాతీయ ఎస్టి కమిషన్ సభ్యులు జాటోతు హుస్సేన్ నాయక్ అన్నారు.**




**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 04 తరంగాలు:**
శుక్రవారం పట్టణ ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ జిల్లాలో సికిల్సెల్ అనీమియా వ్యాధి పైన ఇప్పటి వరకు 1,56,925 మంది గిరిజనులకు స్క్రీనింగ్ నిర్వహించి అందులో 12 మందికి ఈ వ్యాధి నిర్ధారణ జరిగిందని ఈ వ్యాధికి సరిగా చికిత్స తీసుకొంటే వచ్చే తరానికి ఈ వ్యాధి రాకుండా కాపాడవచ్చని తెలిపారు.జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవి మాట్లాడుతూ సికిల్ సెల్ అనేది ఒక వంశానుగత రక్త రుగ్మత, సాధారణంగా మనిషి రక్తంలోని ఎర్ర రక్త కణాలు గుండ్రని ఆకారంలో ఉంటాయని, ఈ కణాలు రక్తనాళాల ద్వారా శరీర మంతా ప్రయాణిస్తూ వివిధ అవయవాలకు ప్రాణవాయువును సరఫరా చేస్తుంటాయన్నారు. కొంతమందిలో జన్యు సంబంధ మార్పుల వల్ల ఎర్రరక్త కణాలు కొడవలి ఆకారంలో మార్పు చెందుతాయని, ఈ సికిల్సెల్ ఉన్న వారి రక్తకణంలోని ఒక జన్యువు సికిల్ సెల్ గాను, ఒకటి మాములుగాను, ఉన్నట్లైతే అటువంటి వారిని సికిల్ సెల్ క్యారియర్లు వీళ్లకి మాములుగా ఎటువంటి ఆరోగ్య సమస్యలు ఉండవని అయితే వివాహం చేసుకున్న దంపతులిద్దరికీ ఇటువంటి లక్షణాలు ఉన్నట్లైతే వారికి పుట్టే పిల్లలకి వచ్చే అవకాశం ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ ఆర్.డి.ఓ కృష్ణ వేణి, ప్రొగ్రాం ఆఫీసర్ డాక్టర్ శ్రావణ్ కుమార్, స్థానిక తహసీల్దార్ భగవాన్ రెడ్డి, పట్టణ ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి, డాక్టర్ మౌనిక, డిప్యూటి మాస్ మీడియా కొప్పు ప్రసాద్, సబ్ యూనిట్ ఆఫీసర్ వడ్డెబోయిన శ్రీనివాస్, పి డి యం లు, వైద్యాధికారులు, సూపర్వైజర్ సిబ్బంది, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన కాంగ్రెస్ నాయకులు



**తలకొండపల్లి. ఏప్రిల్ 4 తరంగాలు ప్రతినిధి**
రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండలం మాదాయ పల్లి గ్రామానికి చెందిన కడ్తాల లక్ష్మయ్య గురువారం సాయంత్రం అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డోకూరు ప్రభాకర్ రెడ్డి 3000 రూపాయలు శతాబ్ది టౌన్ షీప్ అధినేత కాసు శ్రీనివాస్ రెడ్డి 4000 అందజేశారు. వారు మృతుడి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూమొత్తం 7000ఏడు వేల రూపాయలు ఆర్థిక సహాయం స్థానిక నాయకుల ద్వారా అందజేశారు.ఈ కార్యక్రమంలో తుడుం భాస్కర్, ముదిగొండ ఎల్లయ్య, ముదిగొండ రవి, ముదిగొండ శ్రీశైలం, ముదిగొండ పరుశరాములు, ముదిగొండ లక్ష్మయ్య, కడ్తాల రామస్వామి, బోయిన్పల్లి కుమార్, ముదిగొండ పరశరాములు, ముదిగొండ పరుశరాములు, ముదిగొండ పరశరాములు, తుడుం మైసయ్య, ముదిగొండ అశోక్, ముదిగొండ రమేష్, కొత్తూరు నవీన్, గ్రామ పెద్దలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ షాపుల ద్వారా సన్నబియ్యం పంపిణీని ప్రారంభించిన ఏఎంసి చైర్మన్ ఐనాల చైతన్య రెడ్డి





**ఆలేరు ఆర్సీ, ఏప్రిల్ 04(తరంగాలు):**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మాకంగా తీసుకొని ధనవంతులతో సమానంగా పేదవారు కూడ మంచి ఆహారం తినాలని రేషన్ షాపుల ధ్వారా సన్న బియ్యం పంపిణి కార్యక్రమాన్ని చేపట్టింది.అందులో భాగంగా ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆదేశాల మేరకు శుక్రవారం రోజు తుర్కపల్లి మండలంలోని వీరారెడ్డి పల్లి, దయ్యం బండ తండా గ్రామాలలో ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఐనాల చైతన్య మహేందర్ రెడ్డి సన్న బియ్యం పంపినిని ప్రారంభించారు. ఇట్టి కార్యక్రమంలో తహసీల్దార్, నాయకులు, రేషన్ కార్డు దారులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## విస్తృత వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం మైక్రో యాక్షన్ ప్లాన్





**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 04 తరంగాలు:**
శుక్రవారం కలెక్టరేట్ లోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో విస్తృత వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం మైక్రో యాక్షన్ ప్లాన్ అవగాహన సమావేశము నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవి మాట్లాడుతూ సూపర్వైజర్స్, స్టాఫ్ ను ఉద్దేశించి మాట్లాడుతూ, జిల్లాలో వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని 100% పూర్తి చేయాలని, ప్రతి ఒక్కరికి వ్యాధి నిరోధక టీకాలు అందించాలని, సూపర్వైజర్స్ ఆరోగ్య కార్యకర్తలకు, ఆశా కార్యకర్తలకు టీకాలపై అవగాహన కల్పించాలని అన్నారు.అదేవిధంగా రాష్ట్రీయ బాల స్వస్థ కార్యక్రమంలో భాగంగా పుట్టిన దగ్గర నుండి ఆరు సంవత్సరాల లోపు పిల్లలందరికీ అంగన్వాడి సెంటర్లో ఉన్న పిల్లలకి ఈనెల ఏడవ తేదీ నుండి కంటి పరీక్షలు చేయబడునని దీనిని ప్రజలలో అవగాహన కల్పించాలని అన్నారు. డబ్ల్యూహెచ్వో కన్సల్టెంట్ డాక్టర్ మురారి టీకాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ లక్ష్మీనారాయణ, ఆర్ బి ఎస్ కే కోఆర్డినేటర్ డాక్టర్ కుమార్, డిప్యూటీ డెమో ప్రసాద్,సబ్ యూనిట్ ఆఫీసర్ వడ్డెబోయిన శ్రీనివాస్, హెల్త్ ఎడ్యుకేటర్స్ శారదా, గీత సూపర్వైజర్స్ పాల్గొన్నారు.

## ఖాదర్ పేట టీఆర్ఎస్ నాయకులకు కౌంటర్ ఇచ్చిన కాంగ్రెస్ నాయకుడు పెండ్లి రాజేందర్



**చెన్నారావుపేట ఏప్రిల్ 4 (తరంగాలు)**
చెన్నారావుపేట మండలం ఖాదర్ పేట గ్రామం లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రేషన్ షాపులో సన్నబియ్యం పంపిణీ చేస్తుంటే కొంతమంది టిఆర్ఎస్ నాయకులు ఓర్వలేక ప్రభుత్వంపై బురద జల్లి రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నారని మండల కాంగ్రెస్ బీసీ సెల్ ఉపాధ్యక్షులు పెండ్లి రాజేందర్ కౌంటర్ ఇచ్చారు. 10 ఏళ్ళు అధికారంలో ఉండి మాయ మాటలు చెప్పి అధికారంలోకి కొనసాగిన చరిత్ర టిఆర్ఎస్ పార్టీ అని ప్రజా పాలన రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారంఒక్కొక్కటినెరవేర్చుకుంటూ విజన్ గా పేదలకు ప్రభుత్వ పథకాలు ఇస్తుంటే ఓర్వలేక విమర్శలు చేయడం తగదని అన్నారు. గ్రామంలో ఇప్పటివరకు 30 క్వింటాళ్ల సన్న బియ్యం పంపిణీ చేయడం జరిగింది.ఇంకా 40 క్వింటాల్ బియ్యం రెండు మూడు రోజుల్లో ప్రజలకు అందించడం జరుగుతుంది కానీ కొంతమందిదీన్నిజీర్ణించుకోలేకపోతున్నారని ఆయన విమర్శించారు.

## చిన్నగూడూరు నూతన ఎస్సై కలిసిన ఎమ్మార్పీఎస్ నాయకులు



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 04 తరంగాలు:**
శుక్రవారం రోజున స్థానిక మండల కేంద్రంలో చిన్న గూడూరులో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన స్థానిక ఎస్సై పి ప్రవీణ్ కుమార్ ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు శాగంటి రమేష్ మాదిగ, మండల అధ్యక్షులు తుడుం ప్రభాకర్ మాదిగ, గుగ్గిళ్ళ.నవీన్ మాదిగ,మెట్టు మహేందర్ మాదిగ, వంగూరు రమేష్ మాదిగ, వంగూరి స్వరూప మాదిగ, మంద నర్సయ్య మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు పరామర్శ



**నర్సంపేట/నల్లబెల్లి ఏప్రిల్ 04 తరంగాలు:**
నల్లబెల్లి మండలంలోని నల్లబెల్లి మరియు బజ్జు తండా గ్రామాలకు చెందిన పోరిక జగ్గు నాయక్ మరియు సముద్రాల మొగిలి అనారోగ్యంతో మృతి చెందగా విషయం తెలుసుకున్న బీ ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బానోతు సారంగపాణి శుక్రవారం వారి భౌతిక దేహాలను సందర్శించి పూలమాల వేసే నివాళులు అర్పించారు అనంతరం జరిగిన అంతిమయాత్రలో పాల్గొని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ చెట్టుపెల్లి మురళీధర్ మాజీ ఎంపీపీ కక్కెర్ల శ్రీనివాస్ గౌడ్ గ్రామ పార్టీ అధ్యక్షులు క్యాతం శ్రీనివాస్ తేజావత్ దస్రు నాయక్ మాజీ సర్పంచులు నానబోయిన రాజారాం యాదవ్ చింతపట్ల సురేష్ తోటకూరి దేవేందర్ చెట్టు పెల్లి దామోదర్ జాటోతు రవి చిన్న మాజీ ఎంపీటీసీ మల్యాల శ్రీనివాసరావు వైనాల వీరస్వామి అజ్మీర సామ్య వేముల రామ్మూర్తి వైనాల జంపయ్య తంగెళ్ల వేణు తంగేళ్ల భాస్కర్ కొత్తపెల్లి రామ్ నరసయ్య బత్తిని బిక్షపతి సామల రాజు వెంకట్రామ్ తో పాటు పలువురు నివాళులు అర్పించారు.

# సెంట్రల్ యూనివర్సిటీ భూములను అమ్మే ఆలోచనని ప్రభుత్వం విరమించుకోవాలి..

**-సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థుల పైన పోలీసులు నిర్బంధం ఆపాలి...**
**-సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పరికి మధుకర్..**



**చెన్నారావుపేట ఏప్రిల్ 4 ( తరంగాలు)**
హైదరాబాదు సెంట్రల్ యూనివర్సిటీ భూముల అమ్మే ఆలోచనని ప్రభుత్వం విరమించుకోవాలని, విద్యార్థుల మీద ఎస్ఎఫ్ఐవిద్యార్థియూనియన్నాయకుల మీద పోలీసుల నిర్బంధాన్ని అపాలని సీపీఎం వరంగల్ జిల్లా కమిటీ సభ్యులు పరికిమధుకర్ ప్రభుత్వాన్ని హెచ్చరించారుఈ సందర్భంగా సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు పరికి మధుకర్ ప్రభుత్వాన్ని హెచ్చరిస్తూ ప్రకటన చేశారు ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.హెచ్.సీ. యు భూముల రక్షణ కోసం పోరాటం చేస్తున్న విద్యార్థుల పై లాఠీచార్జ్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అదేవిధంగా రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థి నాయకులను, సీపీఎం నాయకులను ఎక్కడికక్కడ అక్రమంగా అరెస్టు చేయడం దుర్మార్గపు చర్య అని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా పోరాటాల మీద, నాయకుల మీద నిర్బంధం పెరిగిందని వారు విమర్శించారు. గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ వారు అనేక మాయ మాటలు చెప్పారని, కొత్త సీసాలో పాత సారాయి అన్న మాదిరిగా ఇప్పుడు అధికారం చేపట్టాక గత ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు ఈ ప్రభుత్వం అనుసరిస్తుందని విమర్శించారు. తమ ప్రభుత్వ మనుగడ కోసం ప్రభుత్వ భూములను అమ్మకానికి పెట్టడం సిగ్గుచేటని ఆయన అన్నారు. 400 ఎకరాల సెంట్రల్ యూనివర్సిటీ భూమిని అమ్మకానికి పెట్టే ప్రయత్నాలను ప్రభుత్వము ఇప్పటికైనా విరమించుకోవాలని డిమాండ్ చేశారు. విశ్వవిద్యాలయాలను, విద్యావ్యవస్థను బలోపేతం చేయవలసిన. దశలో రాష్ట్ర ప్రభుత్వం ఇందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నదని అన్నారు. యూనివర్సిటీకి చెందిన 400 ఎకరాల భూమిని ప్రభుత్వం వెనక్కు తీసుకొని, అమ్మకానికి పెట్టిందని ఇప్పటికైనా విశ్వవిద్యాలయానికి కేటాయించిన భూమిని యూనివర్సిటీ అభివృద్ధికే వినియోగించాలని, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ స్టూడెంట్స్ యూనియన్ ఎస్ఎఫ్ఐ నాయకత్వంలో గత కొద్ది రోజులుగావిద్యార్థులుపోరాడుతున్నారని అన్నారు.ఐదు రోజుల నుండి పెద్ద ఎత్తున పోలీసులు హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ తూర్పు క్యాంపస్‌లోకి బుల్డోజర్లతో ప్రవేశించడాన్ని , ప్రభుత్వం ఎంపిక చేసిన 400 ఎకరాల స్థలం దాటి తూర్పు క్యాంపస్ స్థలంలో కూడా చదును చేయడాన్ని ఖండిస్తున్నామని అన్నారు. అమ్మొద్దని ప్రశ్నిస్తున్నా విద్యార్థులను అరెస్టు చేయడం, పోలీస్ స్టేషన్లల్లో నిర్బంధించారని కొంతమంది విద్యార్థులను రిమాండ్ చేసారని అన్నారు పైగా మరోసారి ఆందోళన చేయబోమని అంగీకరిస్తూ వీడియో చేస్తేనే విడుదల చేస్తామని ఒత్తిడి చేయడం అనేది సిగ్గుమాలిన చర్య అని ఈ రకమైన పద్ధతులలో ఇబ్బందులకు గురిచేయడం అప్రజాస్వామికమని దీనిని అందరూ ఖండించాలని అన్నారు. ప్రజాస్వామ్య పునరుద్ధరణ తన ఏడవ గ్యారెంటీగా ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇంత అప్రజాస్వామికంగా వ్యవహరించడాన్ని ఖండిస్తున్నామని, 400 ఎకరాల భూమి అమ్మకం ప్రయత్నాలను విరమించాలని, విద్యార్థుల మీద కేసులు ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు, లేకపోతే వామపక్షాల మద్దతు తో అధికారంలోకి తీసుకువచ్చిన మీ ప్రభుత్వాన్ని అదే వామపక్షాల ఐక్యతతో కూల్చివేస్తామని హెచ్చరించారు.

# ఉచిత సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం





**-సన్న బియ్యాన్ని సద్వినియోగం చేసుకోవాలి...**
**ఎమ్మెల్యే డా.మురళీ నాయక్**



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 04 తరంగాలు:**
రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత సన్న బియ్యం పథకంను పురస్కరించుకుని మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలో 28 వ వార్డు హన్మంతుని గడ్డలో ఈ పథకాన్ని ప్రారంభించిన మహబూబాబాద్ శాసనసభ్యులు డా. భూక్యా మురళీ నాయక్, డిసిసి అధ్యక్షులు జన్నా రెడ్డి భరత్ చందర్ రెడ్డి లబ్ధిదారులకు స్వయంగా బియ్యం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా.మురళీ నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాల ఉద్దేశ్యం, సామాన్య ప్రజలకు ఆర్థిక భారం తగ్గించి, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరిచేలా చేయడమే. ఉచిత సన్న బియ్యం పథకం ద్వారా ప్రతి అర్హ కుటుంబం నాణ్యమైన బియ్యాన్ని ఉచితంగా పొందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంది.ప్రతి పేద కుటుంబం ఆకలికి గురికాకుండా, పోషకాహారాన్ని సమృద్ధిగా అందుకునేలా ఈ పథకం రూపొందించబడింది. మీ అందరి సహకారంతో ఈ కార్యక్రమాన్ని సజావుగా అమలు చేస్తాము. అలాగే, బియ్యం పంపిణీలో ఎలాంటి అవకతవకలు జరగకుండా ప్రతి లబ్దిదారునికి హక్కు ఉన్న సహాయం అందేలా అధికారులను కఠినంగా పర్యవేక్షించమని కోరుతున్నాను. అనంతరం ఎమ్మెల్యే పట్టణ ప్రజలతో సమావేశమై వారి సమస్యలను తెలుసుకున్నారు. బియ్యం సరఫరా విధానం, నాణ్యతపై లబ్దిదారుల అభిప్రాయాలు స్వీకరించి, అవసరమైన చోట్ల మెరుగుదల కోసం అధికారులను ఆదేశించారు..ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు,పట్టణ పార్టీ నాయకులు, లబ్దిదారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..

# రజితోత్సవ మహాసభను విజయవంతం చేయాలి

**పెద్ది సుదర్శన్ రెడ్డి**





**నర్సంపేట/ములుగు ఏప్రిల్ 04 తరంగాలు:**
ఈనెల 27వ తేదీన ఉమ్మడి వరంగల్ జిల్లా ఎలుకతుర్తిలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో జరుగుతున్న రజితోత్సవ మహాసభకు ములుగు జిల్లా నుండి అధిక సంఖ్యలో పార్టీ శ్రేణులు కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం బీఆర్ఎస్ పార్టీ రజితోత్సవ మహాసభ ములుగు జిల్లా ముఖ్య నాయకుల సన్నాహక సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న పెద్ది సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ బీ ఆర్ ఎస్ పార్టీ ఆవిర్భవించి 25 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా ములుగు జిల్లా నుండి 15వేల మందికి తక్కువ కాకుండా తరలిరావాలని పార్టీ శ్రేణులకు సూచించారు కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు నెరవేర్చడంలో మరియు ప్రభుత్వాన్ని నడపడంలో విఫలమైందని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు రైతులు సంపద వర్గాల ప్రజలు కేసీఆర్ పాలనను మళ్లీ కోరుకుంటున్నట్లు తెలిపారు. నాయకులు కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేసే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీ.ఆర్.ఎస్ పార్టీ జెండాను ఎగరవేయాలని కోరారు ములుగు జిల్లాలో పోలీస్ రాజ్యం నడిపిస్తూ వి ఆర్ ఎస్ పార్టీ నాయకుల పైన కార్యకర్తల పైన అక్రమ కేసులు పెడుతూ వేధిస్తున్నారని కార్యకర్తలు ఎవరు అధైర్య పడకుండా ముందుకు వెళ్లాలని జిల్లా నాయకత్వం మీకు అండగా ఉంటుందని మరోసారి రాష్ట్రంలో రైతు రుణమాఫీ సంపూర్ణంగా జరగలేదని రైతులకు రైతు రైతు భరోసా ఇవ్వలేదని ఇందిరమ్మ ఆత్మీయ భరోసాలో పేద వ్యవసాయ కూలీలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు హైదరాబాదులో భూములు అమ్ముతూ హైడ్రా పేరుతో విధ్వంసాన్ని సృష్టిస్తూ కమిషన్ పాలనను కొనసాగిస్తున్న రేవంత్ పాలనకు చరమగీతం పాడాలని కోరారు రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు జిల్లాలోని అన్ని మండలాలు గ్రామాల నాయకులు కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి రజితోత్సవ మహాసభను విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా పార్టీ అధ్యక్షులు నియోజకవర్గ ఇన్చార్జి మాజీ గ్రంథా లయ సంస్థ చైర్మన్ ఓ డి సి ఎం ఎస్ చైర్మన్ ఆయా మండలాల పార్టీ అధ్యక్షులు జిల్లా నాయకులు మాజీ ప్రజాప్రతినిధులు యూత్ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అధికారులు క్షేత్ర స్థాయిలో అంకితభావంతో పని చేయాలి





**-గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక కార్యచరణ రూపొందించి అభివృద్ధి చేపట్టాలి.**
**-విద్య, వైద్యం అంతర్గత రోడ్ల అభివృద్ధి వేగంగా చేపట్టాలి.**
**-జాతీయ ఎస్టీ కమిషన్ మెంబర్ జాటోత్ హుస్సేన్ నాయక్.**

**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 04 తరంగాలు:** శుక్రవారం జిల్లా కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్అధ్యక్షతన జిల్లా స్థాయి అభివృద్ధి సంక్షేమ పథకాలపై సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన జాతీయ ఎస్టీ కమిషన్ మెంబర్ జాటోత్ హుస్సేన్ నాయక్.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో క్షేత్ర స్థాయిలో అధికారులు అంకితభావంతో పనిచేసి గిరిజన, పేద బడుగు, బలహీన వర్గాల వారందరికీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించాలని సూచించారు.ఐటీడీఏ ఏటూరునాగారం పరిధిలో మహబూబాబాద్ జిల్లా ప్రాంతం భాగస్వామ్యం ఉన్నందున గిరిజన గ్రామాల అభివృద్ధికి ప్రాజెక్టు డైరెక్టర్ పూర్తి సహకారం అందించాలని, గ్రామపంచాయతీ కార్యదర్శుల ద్వారా గ్రామాలలో అంతర్గత అభివృద్ధి పనులు, పెండింగ్ లను గుర్తించి వెంటనే పరిష్కరించాలని సూచించారు.అర్హులైన ప్రతి ఒక్కరికి ఇండ్లను మంజూరు చేయాలన్నారు. గ్రామాలలో విద్యుత్, త్రాగునీరు సరఫరా, రోడ్ల నిర్మాణం తదితర సౌకర్యాలు కల్పించాలన్నారు.
కేసముద్రం మండలంలోని తిమ్మపేట గ్రామంలో (30) మంది గిరిజనుల భూసమస్య వెంటనే పరిష్కరించాలన్నారు.జిల్లాలో నేషనల్ గ్రీన్ ఫీల్డ్ హైవే పనులు త్వరగా పూర్తి చేయాలని సూచించారు.
దంతాలపల్లి గ్రామంలో డంపింగ్ యార్డు సమస్యను అధికారులు పరిచింలించి తగు చర్యలు తీసుకోవాలన్నారు.నెల్లికుదురు మండలంలో వరదలు, భారీ వర్షాల నేపథ్యంలో చెరువులు కట్టలు తెగిపోయాయని వాటి మరమ్మత్తులు నిర్మాణాలకు ప్రతిపాదనలు పెండింగ్లో ఉన్నాయని వాటి యొక్క స్థితిగతులను తెలుసుకొని వెంటనే పరిశీలించి రైతులకు మేలు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.గూడూరు మండలంలోని పలు గ్రామాల్లో ఫారెస్ట్, భూ సమస్యలు అధికంగా ఉన్నాయని వాటి పరిష్కారం కోసం సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. అధికారులు మారిన ప్రభుత్వ పరంగా శాఖల పరంగా జరిగే పనులను ఎలాంటి ఆటంకాలు లేకుండా నిర్వహించాలని అందుకు జిల్లా కలెక్టర్ స్థాయి నుండి గ్రామ స్థాయిలో పంచాయతీ కార్యదర్శి వరకు పూర్తి స్థాయిలో విధులు నిర్వహించాలన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతోపాటు దాతల ద్వారా గ్రామాలు అభివృద్ధికి కృషి చేసుకోవాలని సూచించారు,ఈ సమీక్ష సమావేశంలో జిల్లా ఎస్పీ సుదీర్ రామ్నాథ్ కేకన్, ఐటిడిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ చిత్ర మిశ్రా, అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, (రెవెన్యూ) కె.వీర బ్రహ్మాచారి, ఎన్పీడీసీఎల్ ఎస్ఈ నరేష్, ఎక్సైజ్ సూపర్డెంట్ కిరణ్ కుమార్, డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, డీఎస్పీ తిరుపతిరావు, తొర్రూరు, మహబూబాబాద్ రెవిన్యూ డివిజనల్ అధికారులు గణేష్, కృష్ణవేణి,ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ సంక్షేమ శాఖ అధికారులు నరసింహస్వామి, దేశి రామ్ శ్రీనివాస్, డి సి ఓ వెంకటేశ్వర్లు, జిల్లా అధికారులు డాక్టర్ కిరణ్ కుమార్, మరియన్న, వేముల సురేష్, ప్రేమ్ కుమార్, ఏ రవీందర్ రెడ్డి, ఎంపీడీవోలు, తహసీల్దారులు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## చపాట మిర్చికి జిఐ సర్టిఫికెట్ లభించడం గర్వించదగ్గ విషయం



**-మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి**
**-పెద్దిని సన్మానించిన ఎఫ్ పి ఓ డైరెక్టర్లు సభ్యులు**




in respect of WARANGAL CHAPATA CHILLI
Falling in Class - 30 - Spices (Chillies)
Sealed at my direction this 28th day of March, 2025 at Chennai.
Geographical Indication Registry, Chennai
Registrar of Geographical Indication

**నర్సంపేట ఏప్రిల్ 04 తరంగాలు :** నర్సంపేట ప్రాంతంలో పండిస్తున్న చపాట మిర్చికి జియోగ్రాఫికల్ ఇండెక్స్ ట్యాగ్ సర్టిఫికెట్ లభించడం గర్వించదగ్గ విషయమని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు. చపాట మిర్చికి అంతర్జాతీయ స్థాయి గుర్తింపు తీసుకువచ్చేందుకు కృషిచేసిన నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డిని తిమ్మంపేట చిల్లి ఫార్మర్స్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ కంపెనీ లిమిటెడ్ సంఘం (ఎఫ్ పి ఓ) డైరెక్టర్లు మరియు సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా పెద్ది మాట్లాడుతూ చపాట మిరపకు జిఐ టాగింగ్ కోసం 2019 లో దుగ్గొండి మండలం తిమ్మంపేట లో ఏర్పాటు చేసిన మిర్చి ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ రెండు సంవత్సరాల క్రితం దరఖాస్తు చేయగా ఇండియన్ పేటెంట్ ఆఫీస్ తాజాగా జిఐ సర్టిఫికెట్ ను జారీ చేయడం జరిగిందన్నారు. నర్సంపేట నియోజకవర్గం లోని నర్సంపేట రూరల్ నల్లబెల్లి దుగ్గొండి మండలాలలో చపాట రకం మిర్చిని ప్రత్యేక పంటగా పండిస్తున్నారని మన ప్రాంతంలో పండించిన చపాట రకం మిర్చికి అంతర్జాతీయ స్థాయిలో ప్రామాణికం కలిగినదిగా అధిక ధర లభిస్తూ ఉంటుందని గతంలో మిర్చి పంటకు నల్లి పురుగు మరియు ఇతర వ్యాధులు వచ్చినప్పుడు ముంబై మరియు బెంగుళూరు నుండి సైంటిస్టులను పిలిపించి నేషనల్ ల్యాబ్స్ ద్వారా పరీక్షలు చేపించడం జరిగిందని పెద్ది గుర్తు చేశారు 2019 నుండి నర్సంపేట ప్రాంతంలో ఎఫ్ పి ఓ లను ఏర్పాటు చేసి మిర్చి రైతులు యూనిట్ గా అనేక పరిశోధన సంస్థలను సంప్రదించి నర్సంపేట ప్రాంతంలో పండిస్తున్న ఈ చపాట రకం మిర్చికి జిఐ గుర్తింపు లభించడం కోసం ప్రయత్నం చేయడం జరిగిందన్నారు తాజాగా జిఐ ట్యాగ్ సర్టిఫికెట్ తో జపాట మిర్చి ప్రత్యేక గుర్తింపు సాధించినట్లు అయిందన్నారు తెలంగాణ నుంచి జిఐ ట్యాగ్ సాధించిన 18వ ఉత్పత్తిగా నర్సంపేట చపాట మిర్చి నిలిచిందన్నారు 2019 సంవత్సరంలో చేసిన ఆలోచన ఇప్పుడు ఫలితాలను ఇచ్చిందన్నారు ఆనాటి వ్యవసాయ శాఖ అధికారులతో పాటు వ్యవసాయ నిపుణులను ఇతర బ్యాంకు అధికారుల యొక్క అనుభవాలను పరిశీలించిన తర్వాత సమీక్షించి ఆనాడు నర్సంపేట నియోజకవర్గంలో రాష్ట్రంలోనే అత్యధికంగా 89 ఎఫ్ పీ ఓ లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు పార్టీలకు అతీతంగా 24 ఎఫ్ పి ఓ లకి ప్యాడి కొనుగోలు కేంద్రాలు ప్రత్యేక జీవో ద్వారా అనుమతులు తీసుకురావడం జరిగిందని పెద్ది గుర్తు చేశారు మిర్చి టర్మరిక్ వెజిటేబుల్ ప్యాడి తో పాటు ఇతర పంటల కు సంబంధించి ప్రత్యేక ఎఫ్ పి ఓ లు ఏర్పాటు చేశామని దళిత రైతుల కు సంబంధించిన గిరిజన రైతులకు సంబంధించిన ఎఫ్.పి.ఓ ఇలా అనేక రకాలైన ఎస్ పి ఓ లు భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని రైతులను ఎఫ్ పి ఓ సంఘాల కిందికి తీసుకురావడం జరిగిందన్నారు నర్సంపేట నియోజకవర్గంలో 32వేల మంది రైతులను 89 ఎఫ్ పి ఓ ల ద్వారా ఏకం చేశామని అందులో నకిలీ పురుగుమందుల బెడద లేకుండా వాళ్లే బిజినెస్ నిర్వహించుకోవడం నకిలీ విత్తనాల బెడద లేకుండా వారే విత్తనాల వ్యాపారం చేసుకోవడం విత్తనాలు తయారు చేయడం జరుగుతుందన్నారు రెండు ప్లాంట్లను 60 లక్షల వ్యయంతో ఉచితంగా ప్రభుత్వ సొమ్ముతో బుధరావుపేట గ్రామంలో ఒకటి నర్సంపేట పట్టణంలో ఒకటి ఏర్పాటు చేయడం జరిగిందన్నారు అందులో ప్రత్యేకంగా మిర్చి ఎఫ్ పి ఓ తిమ్మంపేట ప్రత్యేకంగా ఇవాళ దేశంలోనే గుర్తింపు పొందిందన్నారు ఉమ్మడి వరంగల్ జిల్లాలో ముఖ్యంగా భూపాలపల్లి ములుగు మహబూబాబాద్ జిల్లాలతో పాటు వరంగల్ హనుమకొండ జిల్లాలలో కూడా ఎక్కువగా రైతులు మిర్చిని పండిస్తున్నారని ప్రత్యేక దృష్టి పెట్టి చపాట మిర్చికి భౌగోళిక గుర్తింపు కోసం ఆ రోజే మూడు సంవత్సరాలు ఆడిట్ పూర్తి చేసిన తిమ్మంపేట మిర్చి ఎఫ్.పి.ఓ ద్వారా హార్టికల్చర్ యూనివర్సిటీ శాస్త్రవేత్తల ద్వారా చెన్నైలో ఉన్నటువంటి సంస్థకు అప్లికేషన్ పెట్టించడం జరిగిందని తెలిపారు దానికి సంబంధించిన అన్ని రకాల వివరాలు సమావేశాలు సమీక్షలు పేపర్ వర్క్ గత మూడు సంవత్సరాల కృషి జరగడంతోనే గుర్తింపు లభించిందన్నారు. ఈరోజు జియాలాజికల్ ఇండికేషన్ భౌగోళిక గుర్తింపు వరంగల్ చపాట మిర్చికి రావడం కృషి ఫలించడం సంతోషంగా ఉందని పెద్ది అన్నారు కేరళలోని అఖిలభారత స్పైసిస్ బోర్డు కేరళలోని కొచ్చిన్ లో హెడ్ క్వార్టర్ ఉందని అక్కడికి కూడా వెళ్లడం జరిగిందని దాంతో పాటు ఈరోజు స్పైసీస్ బోర్డు ద్వారా మిర్చి రైతులకు హార్టికల్చర్ ద్వారా పంటలు పండించే రైతులకి సంబంధించి అనేక రకాల సబ్సిడీలు హక్కులు అనుభవాలు శాస్త్రవేత్తల సలహాలు సూచనలు అన్ని అందుబాటులోకి తీసుకురావడం ఈ మిర్చి అసోసియేషన్ను స్పైసిస్ బోర్డు కు సంబంధించినటువంటి సేవలను సద్వినియోగం పరుచుకోవడానికి కృషి చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా అధికారులకు రైతులకు పెద్ది శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తిమ్మంపేట

## ఇండియన్ ఆర్మీలో ఉద్యోగం పొందిన పూర్వ విద్యార్థి బూరుగు మణికుమార్ ను సన్మానించిన

**అమీనాబాద్ మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల బృందం.**



**చెన్నారావుపేట ఏప్రిల్ 4 (తరంగాలు)** చెన్నారావుపేట మండలం అమీనాబాద్ మోడల్ స్కూల్ లో 2019బి2020 లో 10వ తరగతి 2020 నుండి 2022 వరకు ఇంటర్ చదివిన లింగగిరి గ్రామానికి చెందిన బూరుగు దేవేందర్ శ్రీలత ల కుమారుడు బూరుగు మణికుమార్ అగ్ని వీర్ ఇండియన్ ఆర్మీలో ఉద్యోగం సంపాదించి నందుకు పాఠశాల ప్రిన్సిపల్ చిట్టే జ్యోతి వైస్ ప్రిన్సిపాల్ రాజుమరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు.అనంతరం ప్రిన్సిపల్ చిట్టి జ్యోతి వైస్ ప్రిన్సిపాల్ రాజు మాట్లాడుతూ. విద్యార్థిని విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలకు ఎదిగినప్పుడు తల్లిదండ్రులే కాకుండా చదువు చెప్పిన గురువులు కూడా ఎంతో ఆనంద పడతారని విద్యార్థులు అందరూ క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ఆర్మీ ఉద్యోగం సంపాదించిన మణికుమార్ మిత్రులు అడుప ప్రదీప్, గోల్కొండ ప్రేమ్ చంద్ ,మైదం బన్నీ ,నితిన్ ,రామ్ సింగ్, అభిలాష్ తదితరులు పాల్గొన్నారు.

## పలు కార్యక్రమాలలో పాల్గొన్న పెద్ది





**నర్సంపేట/దుగ్గొండి ఏప్రిల్ 04 తరంగాలు:** దుగ్గొండి మండలంలో శుక్రవారం నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి పలు కార్యక్రమాలలో పాల్గొన్నారు. మండలంలోని మధిర గ్రామానికి చెందిన మడతలపాటి ఆనంద్ వరలక్ష్మి ల కుమారుడి నామకరణ కార్యక్రమానికి పెద్ది సుదర్శన్ రెడ్డి హాజరై చిన్నారిని ఆశీర్వదించారు అనంతరం మధిర గ్రామానికి చెందిన మాతంగి మల్లేశం, సౌరపు సమ్మయ్య లు ఇటీవల మరణించగా వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. తొగర్రాయి గ్రామానికి చెందిన నల్ల ప్రవళిక ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను పెద్ది సుదర్శన్ రెడ్డి పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు పై కార్యక్రమాలలో మండల పార్టీ అధ్యక్షుడు సుకినే రాజేశ్వరరావు మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్ మాజీ ఎంపీపీ కాట్ల కోమల భద్రయ్య మాజీ ప్రజా ప్రతినిధులు క్లస్టర్ బాధ్యులు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ రజతోత్సవ మహాసభ





**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 04 తరంగాలు:** ఈ నెల 27న వరంగల్ ఎలకతుర్తి లో జరగనున్న బీఆర్ఎస్ రజతోత్సవ మహాసభకు సంబంధించి డోర్నకల్ నియోజకవర్గ సమన్వయ సమావేశంలో పాల్గొని బీఆర్ఎస్ పార్టీ ప్రతినిధులకు దిశానిర్దేశం చేస్తున్న భారస జిల్లా అధ్యక్షులు మహబూబాబాద్ మాజీ పార్లమెంట్ సభ్యులు కవిత మాలోత్, మాజీ ఎమ్మెల్యే రెడ్యా నాయక్,మాజీ ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్ కార్యక్రమంలో డోర్నకల్ నియోజకవర్గ పార్టీ నాయకులు గుడిపుడి నవీన్ రావు,యువ నాయకులు డీఎస్ రవిచంద్ర,నూకల వెంకటేశ్వర రెడ్డి,బిక్షం రెడ్డి,దేవేందర్, విద్యాసాగర్,వేణు,భారాస మండల పార్టీ అధ్యక్షులు ,పార్టీ ప్రతినిధులు ముఖ్య

## జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యను పరిష్కరిస్తా

ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి



**మంచిర్యాల 4ఏప్రిల్, తరంగాలు :**
బెల్లంపల్లి పట్టణంలోని జర్నలిస్టుల ఇంటి స్థలంతో పాటు ఇందిరమ్మ ఇల్లు పథకాన్ని మంజూరు చేసేందుకు కృషి చేస్తానని బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ పేర్కొన్నారు. గురువారం రోజు సాయంకాలంక్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే వినోద్ కు బెల్లంపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కారుకూరి సదానందం ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన సానుకూలత వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. జర్నలిస్టుల సమస్యలను పరిష్కరిం చేందుకు కృషి చేస్తానని మరోమారు వెల్లడించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో విలేకరులు ప్రభుత్వానికి సహకరించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి వ్యవసాయ కమిటీ మాజీ చైర్మన్ కారుకూరి రామచందర్ ,కమిటీ కన్వీనర్ నాతరిస్వామి, దండబోయిన భాస్కర్, కోశాధికారి కత్తుల నవీన్, క్లబ్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమ నేత మారేపల్లి కుమార్ పుట్టిన రోజు వేడుకలు



**సూర్యాపేట: 4ఏప్రిల్, తరంగాలు :**
తెలంగాణ ఉద్యమ నేతతెలంగాణ యువజన సంఘము రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారేపల్లి కుమార్ 39వ. పుట్టినరోజు వేడుకలు శుక్రవారం కాసర బాధ రోడ్డు లోని అపూర్వ దివ్యాంగుల పాఠశాలలో తెలంగాణ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనంతుల మధు హాజరై విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమం లో తెలంగాణ యువజన సంఘము రాష్ట్ర అధికార ప్రతినిధి ఏనిగా సంతోష్ రెడ్డి,గిరిజన శక్తి రాష్ట్ర నాయకులు దారావత్ వెంకటేష్ నాయక్, తెలంగాణ యువజన సంఘము ఉస్మానియా యూనివర్సిటీ నాయకులు బంటు సందీప్, వాసు, మహేందర్, మహేష్, వరుణ్, అఖిల్, గోపి తదితరులు పాల్గొన్నారు.

## నూతన దంపతులకు ఆశీర్వాదం అందించిన మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్..





**చెన్నారావుపేట 04ఏప్రిల్ (తరంగాలు).**
చెన్నారావుపేట మండలంలోని శంకరం తండాకు చెందిననూతన దంపతులను కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్ ఆశీర్వదించారు. చెన్నారావుపేట మండలం శంకరం తండాకి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు పాపయ్య. నాయక్-పూర్ణ దంపతుల కుమారుడు రమేష్-శిరీష ల వివాహ రిసెప్షన్ వేడుక మరియు శంకరం తండా మాజీ వార్డు సభ్యులు శోభ్యా నీలమ్మ కుమారుడు భూక్య వెంకన్న రజిత ల వివాహ రిసెప్షన్ వేడుకకు హాజరైన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్ కాంగ్రెస్ నాయకుల తో కలిసి నవ దంపతులను ఆశీర్వదించారు..ఈ కార్యక్రమంలో ఆయన వెంట మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దేన రమేష్ మాజీ సర్పంచ్ భద్రు నాయక్ యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బండి హరీష్ గ్రామ కాంగ్రెస్ అద్యక్షులు హనుమ నాయక్ ఉప్పరపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వట్టే తిరుపతి రెడ్డి. మండల కాంగ్రెస్ యువ నాయకుడు వట్టే శ్రీనివాస్ రెడ్డి .దామోదర్ లింగ మూర్తి రవినాయక్ గుగులోత్ నాని రాజు శివ రాకేష్ తదితరులు పాల్గొన్నారు..

# నాడు వేదాంతం..నేడు రాద్ధాంతం

-కుట్ర రాజకీయాలకు తెరలేపిన బీఆర్ఎస్
-వందల ఎకరాలు అమ్మినా నాడు నోరెత్తని బిజేపి నేడు ప్రజా ప్రభుత్వంపై కుట్రలు
-వేల ఎకరాల ప్రభుత్వ భూములు అమ్మిన బిఆర్ఎస్‌కు మాట్లాడే అర్హత ఉందా..?
-హెచ్‌సీయూ భూములు రియల్ ఎస్టేట్ బ్రోకర్లకు కేటాయించినపుడు బీజేపీ ఎక్కడ పోయింది
-రియల్ ఎస్టేట్ పేర కొండలను మాయం చేసిన బిఆర్ఎస్‌కు పర్యావరణం గురించి మాట్లాడడం సిగ్గు చేటు
-వర్ధన్నపేట యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు కుల్ల యాకాంతం



**వర్ధన్నపేట ప్రతినిధి, 4ఏప్రిల్, తరంగాలు :**
హెచ్‌సీయూ భూములను తెగనమ్మేందుకు ప్రయత్నించిన క్రమంలో కోర్టులో పిటీషన్లు వేసిన వారిపై అసెంబ్లీ సాక్షిగా ఎదురుదాడి చేసిన నాటి సీఎం కేసిఆర్ మాటలు బీఆర్ఎస్ నేతలు గుర్తు లేనట్లు మాట్లాడడం వారి దిగజారుడు తనానికి నిదర్శనమని కాంగ్రెస్ పార్టీ వర్ధన్నపేట మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కుల్ల యాకాంతం విమర్శించారు. బిఆర్ఎస్ పాలనలో రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూములతో పాటు పేద ప్రజల కోసం కాంగ్రెస్ హయాంలో నిరుపేద ప్రజల కోరకు నిర్మించిన నిర్మాణాలను సైతం అమ్ముకున్న చరిత్ర బిఆర్ఎస్ పార్టీదని అన్నారు. హెచ్‌సీయూ భూముల వివాదంలో బీఆర్ఎస్ , బీజేపి నేతలు చేస్తున్న రాద్ధాంతం రాష్ట్ర ప్రజలు గమనిస్తూనే ఉన్నారని ప్రజా ప్రభుత్వంపై తప్పుడు ప్రచారం చేస్తూ విధ్యార్ధులను రెచ్చగొట్టే ప్రయత్నాలు చేయడం సిగ్గు చేటని యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు కుల్ల యాకాంతం ఆగ్రహం వ్యక్తం చేశారు.సోషల్ మీడియా వేదికగా తప్పుడు వీడియోలను తయారు చేస్తూ ప్రజల్లోకి తీసుకెళ్తు రాక్షాసానందం పొందుతున్న బిఆర్ఎస్, బీజేపి పార్టీల అసలు రంగు బయటపెట్టేందుకు ప్రతి కాంగ్రెస్ కార్యకర్త సిద్ధంగా ఉన్నామని ప్రభుత్వంలో ఉన్నామనే కారణంతో సంయమనం పాటిస్తున్న కాంగ్రెస్ కార్యకర్తలను తక్కువ అంచనా వేస్తే రెండు పార్టీలో రాష్ట్రంలో మరింత నష్టం చవిచూడాల్సి వస్తుందని హెచ్చరించారు.వేల ఎకరాల ప్రభుత్వ భూములు అమ్మిన బిఆర్ఎస్‌కు మాట్లాడే అర్హత ఉందా..? మూడున్నర కోట్ల మంది ప్రజల ఆకాంక్షలు, ఆశయాలను నేరవేర్చేందుకు అధికారంలోకి వచ్చిన బిఆర్ఎస్ మొదటి నుండి రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ భూములపై దృష్టి పెట్టి రాష్ట్రంలో పెద్ద ఎత్తున భూములను మాయం చేయడమే లక్ష్యంగా సాగిన పాలనలో భాగస్వాములుగా ఉన్న నేతలే ఇప్పుడు భూముల అమ్మొద్దు...అభివృద్ధికి ఉపయోగించొద్దు అంటూ రోడ్డుకెక్కి పిచ్చి కూతలు కూయడం సిగ్గు చేటు.టీజీఐఐసి,హెచ్ఎండీఏ లాంటి వ్యవస్థల ఆధ్వర్యంలో వెల కోట్ల రూపాయల భూములు తెగనమ్మిన విషయం బిఆర్ఎస్ నేతలు గుర్తు లేనట్లు రాష్ట్ర ప్రజలకు ఎవరికి తెలియదు అన్నట్లు సిగ్గు లేని వ్యాఖ్యలు చేయడంపై కుల్ల యాకాంతం మండిపడ్డారు. కోకాపేటలో భూములను రూ.100 కోట్లకు ఎకరం భూమి అమ్మి గొప్పలు చెప్పుకున్న కేటీఆర్ నేడు సుద్దులు చెప్పడం బిఆర్ఎస్ ద్వంద వైఖరికి నిదర్శనమన్నారు.ప్రభుత్వ భూముల అమ్మకాలపై నాడు కాంగ్రెస్ చేసిన పోరాటాలు, పర్యావరణ ప్రేమీకులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడితే నేటీ మాజీ సీఎం ఖాళీగా ఉన్న భూములను అమ్మి ప్రజల సంక్షేమానికి ఉపయోగిస్తుంటే ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని , చెట్లు పెరిగితే అడవులు అంటున్నారని అలా అయితే ఇక రాష్ట్రంలో ఎక్కడ కూడా ఒక్క ఇళ్లు కూడా కట్టలేమని పుట్టిన ప్రతి ఒక్కరు చెట్టుకింద పుట్టి చెట్టు కిందే సచ్చిపోతారని తీవ్ర వ్యాఖ్యలు చేసిన కేసిఆర్ పార్టీకి ఇపుడు ప్రజా ప్రభుత్వం చేయబోతున్న అభివృద్ధిపై కుట్రలెందుకు పన్నుతున్నారని కుల్ల యాకాంతం విమర్శించారు.
అదేదో జరిగిపోతున్నట్లు పిచ్చి కూతలు కూస్తున్న బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బిఆర్ఎస్ ప్రభుత్వ హాయాంతో మై హెూం రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసుకోవడానికి హెచ్‌సీయూ భూముల్లో నిర్మాణాలు చేసినపుడు పర్యావరణం , నెమళ్లు,నక్కలు, జింకలు కనిపించలేదా..?అదే విధంగా సుమారు 120 ఎకరాలకు పైగా భూములను టీఎన్జీవోలకు కాలనీ నిర్మాణం కోసం కేటాయింపులు చేసిన సమయంలో హెచ్‌సీయూ భవిష్యత్తు పట్ల సోయి లేకుండా కేటాయింపులు చేశామని బహిరంగంగా విధ్యార్ధి లోకం ముందు ముక్కు నేలకు రాసిన తర్వాత ప్రజా ప్రభుత్వంపై మాట్లాడాలని యాకాంతం సవాల్ చేశారు.వందల ఎకరాలు అమ్మినా నాడు నోరెత్తని బిజేపి నేడు ప్రజా ప్రభుత్వంపై కుట్రలు మిత్రుడు బిఆర్ఎస్ ఏది చేసిన ఓప్పు మాకు శత్రువు కాబట్టి కాంగ్రెస్ ఏది చేసినా తప్పు అనే విధంగా సిగ్గుమాలిన రాజకీయాలు చేయడం వల్ల రాజకీయంగా మైలేజీ వస్తుందని ఆశించడం వారి అవివేకమని యాకాంతం అన్నారు. రాష్ట్రంలో , కేంద్రంలో అధికారంలో ఉన్న ప్రభుత్వాల పాలన నచ్చకనే తెలంగాణలో ప్రజా ప్రభుత్వాన్ని అధికారంలోకి తెచ్చుకున్న ప్రజలను ప్రభుత్వం ఏర్పడిన మొదటి రోజు నుండే కుట్రలు చేయడమే లక్ష్యంగా బిఆర్ఎస్,బీజేపి పార్టీలకు అలవాటుగా మారిందని అన్నారు. బిఆర్ఎస్ పాలనలో వెల ఎకరాల ప్రభుత్వ భూములను అమ్మి వేల కోట్ల రూపాయలు దండుకున్న ఒక్క రోజు కూడా నోరెత్తని బీజేపి నేడు ఆలు లేదు..సోలు లేదు అల్లుడి పేరు రామలింగం అన్నట్లు బీజేపి హెచ్‌సీయూ భూముల వివాదంలో ప్రభుత్వం ఏం చేయబోతుందో తెలియకుండానే ఇష్టం వచ్చినట్లు మాట్లాడడం వారి దిగజారుడు తనానికి నిదర్శనమన్నారు.తెరవెనుక చేతులు కలుపుకుని ప్రజాప్రభుత్వంపై కుట్రలు చేస్తున్న బీజేపి,బీఆర్ఎస్ రాజకీయాలను కాంగ్రెస్ కార్యకర్తలందరం ప్రజాక్షేత్రంలో ఎండగడతామని యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు కుల్ల యాకాంతం స్పష్టం చేశారు.

# గ్లోబల్ స్కూల్ లో "ధూమ్..ధామ్.."






-ఆటపాటలతో దుమ్ము రేపిన చిన్నారులు..
-అద్భుతంగా స్కూల్ డే కార్యక్రమం..

**పాలేరు ఆర్సీ, 04ఏప్రిల్ (తరంగాలు).**
పాలేరు నియోజకవర్గంలోని కూసుమంచి మండలంలోని గ్లోబల్ స్కూల్ లో చూడటానికి చిన్నారులే..కానీ డ్యాన్స్ లో దుమ్ము రేపారు.. పెద్దలను సైతం ఆకట్టుకున్నారు.. వారి చూడముచ్చటైన డ్యాన్స్ లతో తల్లిదండ్రులు మురిసిపోయారు.. అద్భుతమైన ప్రదర్శనతో చూసేవారు మంత్రముగ్ధులైయ్యారు.. వావ్ సూపర్ అంటూ తల్లిదండ్రులు కేరింతలు.. చప్పట్ల మారుమోతలతో గ్లోబుల్ స్కూల్ ఆవరణం దద్దరిల్లింది.. ఇదంతా సిటిలో జరిగిన ప్రోగ్రామ్ కాదు.. పల్లెటూరు లో జరిగిన స్కూల్ డే కార్యక్రమం.. కూసుమంచి మండలం కేంద్రంలోని గ్లోబుల్-రెయిన్ బో స్కూల్ లో శుక్రవారం స్కూల్ డే కార్యక్రమం కరస్పాండెంట్ మహ్మద్ ఇర్షాద్ ఆధ్వర్యంలో స్కూల్ డే కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రముఖ వైద్యులు డాక్టర్ కూరపాటి



ప్రదీప్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థులకు కార్పోరేట్ స్థాయి విద్యను అందించాలనే సంకల్పంతో డిజిటల్ తరగతుల ప్రారంభించగా మంచి ఫలితాలు వస్తున్నాయనిస్తున్నారు. అలాగే విద్యార్థి భవిష్యత్తుకు చక్కటి కేతు చేతి రాత ఎంతో అవసరమని కరస్పాండెంట్ ఇర్షాద్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు కూరపాటి ప్రదీప్, ట్రస్మ జిల్లా అధ్యక్షుడు కాంతారావు, స్టేట్ జనరల్ సెక్రటరీ కె శశిధర్ రెడ్డి, జిల్లా ట్రెజరరీ వై నాచరయ్య, డివిజన్ ప్రెసిడెంట్ శివకృష్ణ, జిల్లా వైస్ ప్రెసిడెంట్ అశోక్ రెడ్డి, స్టేట్ మెంబర్ రామచంద్రయ్య, పాలేరు డివిజన్ సెక్రెటరీ బి శ్రీనివాస్, శ్రీకాంత్, సూరిబాబు, వి6 జిల్లా బ్యూరో ఇన్చార్జ్ ఖధీర్, దిశా బ్యూరో ఇంచార్జ్ సాగర్, నవతెలంగాణ బ్యూరో ఇంచార్జ్ శ్రీనివాస్ రెడ్డి, జేవిఆర్ కాలేజ్ ప్రెసిడెంట్ రమేష్, కూసుమంచి మండల గ్లోబల్ స్కూల్ ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.




# రికార్డులు ఘనం.. ఆట అధ్వానం.. సన్‌రైజర్స్‌కు ఏమైంది..?

ఐపీఎల్ 18వ సీజన్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ ఆరంభ శూరత్వానికే పరిమితమైంది. తొలి పోరులో 286 పరుగులతో రికార్డు సృష్టించిన కమిన్స్ సేన వరుసగా మూడు మ్యాచుల్లో చతికిలపడింది. టాపార్డర్ వైఫల్యం.. బౌలింగ్‌లో పస లేకపోవడం కారణంగా పాయింట్ల పట్టికలో అట్టడుగున నిలిచింది. ఢిల్లీ క్యాపిటల్స్, పంజాబ్ కింగ్స్ వంటి జట్లు భారీ లక్ష్యాల్ని ఊది పడేస్తుంటే.. హిట్టర్లతో నిండిన హైదరాబాద్ మాత్రం కనీస పోరాటం చేయకపోవడం అభిమానులను కలవరపరుస్తోంది.గురువారం ఈడెన్ గార్డెన్స్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్ 201 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించగా.. సన్‌రైజర్స్ బ్యాటర్లు దంచికొడుతారని ప్రతి ఒక్కరు ఆశించారు. కానీ, జరిగింది వేరు. 9 రన్స్‌కే 3 వికెట్లు పడ్డాయి. చివరకు.. 80 పరుగుల తేడాతో చిత్తుగా ఓడింది ఆరెంజ్ ఆర్మీ. టాప్ గన్స్ నిలకడ లేమి, బాధ్యతా రాహిత్యమే 18వ సీజన్‌లో హ్యాట్రిక్ ఓటములకు కారణం అంటున్నారు విశ్లేషకులు. ప్రస్తుతం హైదరాబాద్ జట్టు పరిస్థితి.. రికార్డులు ఘనం.. ఆట అధ్వానం అన్నట్టుగా ఉంది.విజయంతో మొదలుపెట్టి..



బ్యాటుతో బెంబేలిత్తించి.. బంతితో పడగొడుతూ ప్రత్యర్థులను ఇరుకుపెట్టే సన్‌రైజర్స్‌కు వరుస పరాజయాలు ఎదురవుతున్నాయి. హైదరాబాద్ జట్టు భారీ స్కోర్ చేయకుండా అడ్డుకోవాలంటే ఓపెనర్లను త్వరగా ఔట్ చేస్తే చాలనే విషయాన్ని గ్రహించిన ప్రత్యర్థి జట్లు.. అందుకు తగ్గట్టు వ్యూహాలు పన్నుతూ సఫలం అవుతున్నాయి. సొంత మైదానంలో లక్నో సూపర్ జెయింట్స్ చేతిలో ఓటమితో మొదలు.. ఢిల్లీ క్యాపిటల్స్, కోల్‌కతా జట్లపై కమిన్స్ సేన కనీసం పోరాడకుండానే చేతులెత్తేసింది. కోల్‌కతాపై మనోళ్ల ఆట చూసిన అభిమానులు ‘ఆడుతున్నది ఐపీఎల్‌లో అత్యధిక స్కోర్ కొట్టిన జట్టేనా’ అని అశ్చర్యపోయారు. కోల్‌కతా కంచుకోటలో 9 పరుగులకే 3 వికెట్లు పడడంతో పవర్ ప్లేలోనే ఓటమి ఖారారైంది. గత మూడు మ్యాచుల్లోనూ ఓపెనర్లు హిట్ అయితేనే మిడిలార్డర్ రాణిస్తున్నారు. లేదంటే.. అందరూ కట్టగట్టుకొని పెవిలియన్‌కు క్యూ కడుతున్నారు.బ్యాటింగ్‌లో ట్రావిస్ హెడ్, అభిషేక్ శర్మ, ఇషాన్ కిషన్‌లనే అతిగా నమ్ముకోవడమే సన్‌రైజర్స్ కొంపముంచుతోంది. దీనికి ఆటగాళ్ల బాధ్యతారాహిత్యం కూడా కొంతమేర కారణం. పరిస్థితులను అర్థం చేసుకోకుండా దూకుడే మంత్రగా ఆడాలనుకోవడం ఫలితాలు ఇవ్వడం లేదు. అయితే.. ఇంకా 10 లీగ్ దశ మ్యాచ్‌లున్నాయి. ఆటగాళ్లు తమ ఆటను విశ్లేషించుకుని గాడిలో పడితే నిరుడు రన్నరప్ అయిన కమిన్స్ బృందం మళ్లీ విజయాల బాట పట్టడం అసాధ్యమేమీ కాదు. ప్రస్తుతానికి నాలుగింట ఒకే విజయంతో 10వ స్థానంలో ఉన్న హైదరాబాద్.. ప్లే ఆఫ్స్ చేరాలంటే ఇకపై ప్రతి మ్యాచ్ కీలకమే.

# ముంబైపై లక్నో ఘన విజయం

ఏకానా స్టేడియం వేదికగా ముంబై ఇండియన్స్‌తో జరిగిన ఉత్కంఠ భరిత మ్యాచ్‌లో లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ ఘన విజయం సాధించింది. 12 పరుగుల తేడాతో జయ కేతనం ఎగురవేసింది. 204 పరుగుల టార్గెట్‌తో బరిలోకి దిగిన ముంబై ఇండియన్స్.. ఎల్ఎస్‌జీ కట్టుదిట్టమైన బౌలింగ్ కారణంగా 5 వికెట్లు కోల్పోయి 191 పరుగులకే పరిమితం కావాల్సి వచ్చింది. ఎమ్ఐ ప్లేయర్లు సూర్యకుమార్ యాదవ్ ( 43 బంతుల్లో 67 పరుగులు), నమన్ ధీర్ (24 బంతుల్లో 46 పరుగులు) కష్టం వృథాగా మిగిలిపోయింది. చివరి ఓవర్లలో లఖ్‌నవూ కట్టుదిట్టంగా బౌలింగ్ చేయడంలో పరుగులు రాబట్టలేక తడబడ్డ ముంబై చివరకు ఓటమి చవి చూడాల్సి వచ్చింది.ముంబై ఇండియన్స్ టాస్



గెలవడంతో తొలుత బ్యాటింగ్‌కు దిగిన లఖ్‌నవూ 20 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 203 పరుగులు చేసింది. మిచెల్ మార్ష్, మార్క్రమ్ ఎల్ఎస్‌జీకి అద్భుత ఆరంభాన్ని ఇచ్చారు. ఆ తరువాత వచ్చిన ఆయుష్ బడోని, డేవిడ్ మిల్లర్ క్రమం తప్పకుండా పరుగులు రాబడుతూ రన్ రేట్ పడిపోకుండా జాగ్రత్త పడటంతో లఖ్‌నవూ మంచి లక్ష్యాన్ని ముంబై ముందుంచింది. ఎమ్ఐ బౌలర్లలో హార్ధిక్ పాండ్యా ఐదు వికెట్లు తీసి అద్భుత ప్రదర్శన చేశాడు. ఛేదనలో ఆదిలోనే ఒత్తిడి గురైన ముంబై ఇండియన్స్ మ్యాచ్ మొదట్లోనే వికెట్లు కోల్పోయి చిక్కుల్లో పడింది. ఆ తరువాత సూర్యకుమార్ కాస్త నెమ్మదిగా ప్రారంభించినా మిడిల్ ఓవర్స్‌లో వేగం పుంజుకున్నాడు. ఈ క్రమంలో భారీ షాట్ ఆడబోయి 67 పరుగుల వద్ద అవుటయ్యాడు. తిలక్ వర్మ కూడా బౌండరీలు రాబట్టలేక తడబడ్డాడు. మ్యాచ్ చివరి దశలో పక్కకు తప్పుకుని మిచెల్ శాంట్నర్‌కు ఛాన్స్ ఇచ్చాడు. కానీ చివరి ఓవర్లో 22 పరుగులు రాబట్టాల్సిన అవేశ్ ఖాన్ కట్టుదిట్టమైన బౌలింగ్ కారణంగా ముంబై కేవలం 10 పరుగులే రాబట్టి ఓటమి చవి చూడాల్సి వచ్చింది.

## స్పోర్ట్స్

# ఇంగ్లండ్ వన్డే సారథిగా స్టోక్స్..


## బ్రూక్‌కు టీ20 పగ్గాలు..?



ఇంగ్లండ్ వైట్ బాల్ కెప్టెన్ ఎంపికపై సందిగ్ధత కొనసాగుతోంది. నిరుడు టీ20 వరల్డ్ కప్‌లో వైఫల్యానికి బాధ్యత వహిస్తూ జోస్ బట్లర్ రాజీనామా చేయడంతో ఆ పోస్ట్ ఖాళీగా ఉంది. ఇంగ్లండ్ క్రికెట్ బోర్డు పలువురు ఆటగాళ్లతో మంతనాలు జరుపుతోంది. అయితే.. సీనియర్ ఆటగాడు జో రూట్ సైతం ససేమిరా అనడంతో.. కుర్రాళ్ల వైపు చూడాల్సిన పరిస్థితి ఏర్పడింది. టెస్టు, 20 సంచలనం హ్యారీ బ్రూక్ , ఓపెనర్ బెన్ డకెట్‌ల పేర్లు ప్రధానంగా వినిపిస్తున్నాయి. తాజాగా ఆల్‌రౌండర్ బెన్ స్టోక్స్ కు పగ్గాలు అప్పగిస్తారనే కథనాలు ప్రచారం అవుతున్నాయి.జూన్‌లో భారత జట్టుతో సొంతగడ్డపై ఐదు టెస్టుల సిరీస్ ఆడనుంది ఇంగ్లండ్. ఒకవేళ స్టోక్స్‌ను వన్డే కెప్టెన్‌గా ఎంపిక చేస్తే .. అది ఇంగ్లండ్ బోర్డు స్వార్థపూరితమైన చర్య అని మాజీ కెప్టెన్ మైఖేల్ వాన్ మండిపడితున్నాడు. స్టోక్స్‌ను పూర్తిగా టెస్టులపై గురి పెట్టేలా చూడడమే మంచిదని వాన్ అభిప్రాయపడుతున్నాడు. ఫిట్‌నెస్ సమస్యగా మారనుంది. పైగా ఈమధ్యే మోకాలి సర్జరీ నుంచి కోలుకున్న స్టోక్స్‌పై కెప్టెన్సీ భారం మోపవద్దని కొందరి వాదన. కాబట్టి.. యువకుడైన బ్రూక్‌ను వన్డే, టీ20లకు సారథిగా ఎంపిక చేయాలని పలువురు బోర్డుకు సూచిస్తున్నారు.

### ఫైనల్లో 84 నాటౌట్

స్వదేశంలో జరిగిన 2019 వన్డే వరల్డ్ కప్‌లో చిరస్మరణీయ ఇన్నింగ్స్ ఆడాడు స్టోక్స్. న్యూజిలాండ్‌తో ఆడిన ఫైనల్లో 84 నాటౌట్‌గా నిలిచి మ్యాచ్‌ను సూపర్ ఓవర్‌కు తీసుకెళ్లాడు. స్కోర్లు సమం కావడంతో బౌండరీలు ఎక్కువ బాదిన ఇంగ్లండ్‌ను విజేతగా ప్రకటించారు అధికారుడు. యావత్ దేశం కలను సాకారం చేసిన స్టోక్స్.. టెస్టులపై ఇష్టంతో 2022లో వన్డేల నుంచి పూర్తిగా తప్పుకున్నాడు. అయితే.. జోస్ బట్లర్ విజ్ఞప్తి మేరకు 2023 ప్రపంచ కప్‌లో ఆడిన అతడు.. టోర్నీ ముగిశాక మోకాలి సర్జరీతో చేయించుకున్నాడు. ప్రస్తుతం ఫిట్‌నెస్ సాధించిన అతడు టెస్టులపైనే దృష్టి పెడుతున్నాడు. ఈ నేపథ్యంలో మళ్లీ వన్డే సారథిగా ఉండేందుకు స్టోక్స్ అంగీకరిస్తాడా? తన వల్ల కాదంటూ చేతులెత్తేస్తాడా? అనేది తెలియాల్సి ఉంది




# పెద్ది మూవీ నుంచి ఫస్ట్ లుక్

గేమ్ ఛేంజర్ వంటి డిజాస్టార్ మూవీ తర్వాత గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం పెద్ది. ఈ సినిమాకు 'ఉప్పెన'ఫేం బుచ్చిబాబు సానా దర్శకత్వం వహిస్తుండగా.. జాన్వీ కపూర్ కథానాయికగా నటిస్తుంది. ఉత్తరాంధ్ర స్పోర్ట్స్ బ్యాక్‌డ్రాప్‌లో ఈ సినిమా రాబోతుండగా.. మైత్రీ మూవీమేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సమర్పణలో, వృద్ధి సినిమాస్ పతాకంపై వెంకట సతీష్ కిలారు ఈ సినిమాను నిర్మిస్తున్నాడు. ఇప్పటికే ఫస్ట్ లుక్ విడుదల చేసిన చిత్రబృందం శ్రీరామినవమి కానుకగా స్పెషల్ అప్‌డేట్‌ను ఇవ్వబోతున్నట్లు– ప్రకటించిన విషయం తెలిసిందే. తాజాగా దీనికి సంబంధించి అప్‌డేట్‌ను పంచుకుంది. ఈ మూవీ నుంచి ఫస్ట్ షాట్(। ఎసష ఃూరుష)ను శ్రీరామి నవమి కానుకగా విడుదల చేయనున్నట్లు– ప్రకటించింది. ఈ విషయం తెలుపుతూ కొత్త పోస్టర్‌ను విడుదల చేసింది. ఈ పాన్‌ఇండియా ప్రాజెక్ట్‌లో కన్నడ చక్రవర్తి శివరాజ్ కుమార్ కీలక పాత్రల్లో నటిస్తుండగా.. ఆస్కార్ అవార్డు గ్రహీత ఏఆర్ రెహమాన్ ఈ సినిమాకు సంగీతం అందించబోతున్నాడు.

బాలీవుడ్ నటు–డు 'మీర్జాపూర్' వెబ్ సిరీస్‌లో మున్నాభాయ్యగా నటించిన దివ్యేందు శర్మ ఇందులో విలన్

# ఇది ఊహించని అదృష్టం

'ఓదెల రైల్వే స్టేషన్' లాక్‌డౌన్ టైమ్‌లో ధైర్యం చేసి తీసిన ఓటీటీ సినిమా. అది ఊహించని విజయాన్ని సాధించింది. సినిమా చేసేటప్పుడుకానీ. స్ట్రీమింగ్ అయి ప్రేక్షకాదరణ పొందుతున్నప్పుడుకానీ.. భవిష్యత్తులో దీనికి ఇంత గ్రాండ్ స్కేల్‌లో సీక్వెల్ వస్తుందని మేం ఎవ్వరం అనుకోలేదు. ఓ విధంగా ఇది మాఅందరికీ ఊహించని అదృష్టం.' అని హెబ్బాపటేల్ అన్నారు. నాగ సాధువుగా మిస్టరీ ఎనర్జీతో కూడిన పాత్రలో తమన్నా నటించిన చిత్రం 'ఓదెల 2'.ఓటీటీ హిట్ 'ఓదెల రైల్వేస్టేషన్' చిత్రానికి ఇది సీక్వెల్. హెబ్బా పటేల్, వశిష్ట ఎన్.సింహా ముఖ్య పాత్రధారులు. దర్శకుడు సంపత్ నంది సూపర్‌విజన్‌లో అశోక్ తేజ దర్శకత్వంలో డి.మధు నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 17న విడుదల కానుంది. ఈ సందర్భంగా గురువారం హెబ్బాపటేల్ విలేకరులతో ముచ్చటించారు. ' 'ఓదెల రైల్వే స్టేషన్'కీ ఈ సినిమాకు అస్సలు సంబంధం లేదు. ఫస్ట్‌పార్ట్ అవుట్ అండ్ అవుట్ మర్డర్ మిస్టరీ. ఇదేమో సూపర్ నాచురల్ థ్రిల్లర్. 'ఓదెల'కంటే ఇది మచ్ బిగ్గర్. ఆడియన్స్‌కి థియేట్రికల్ ఎక్స్‌పీరియన్స్ ఇచ్చే అద్భుతమైన ఎలిమెంట్స్ ఉంటాయి ఇందులో. ఇందులో నా సిస్టర్ క్యారెక్టర్‌లో కనిపిస్తారు తమన్నా. మా ఇద్దరి కాంబినేషన్ సీన్స్ కూడా ఉంటాయి. ఫస్ట్‌పార్ట్‌లో నా పాత్ర ఎంత ఇంపాక్ట్ చూపించిందో.. ఈ సెకండ్ పార్ట్‌లో కూడా అంత ఇంపాక్ట్ చూపిస్తుంది. నటిగా నా స్థాయిని, నాపై నాకు నమ్మకాన్ని పెంచిన పాత్ర ఇది. సంపత్‌నంది నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకున్నాననే అనుకుంటున్నా. నటిగా తమన్నా నుంచి ఎన్నో విషయాలు నేర్చుకున్నా. అశోక్‌తేజ క్లారిటీ ఉన్న దర్శకుడు. ఆయనతో పనిచేయడం ఓ మంచి ఎక్స్‌పీరియన్స్.' అంటూ చెప్పుకొచ్చారు హెబ్బా పటేల్.



# నిహారిక కొత్త సినిమా

గత ఏడాది 'కమిటీ కుర్రోళ్లు' సినిమాతో నిర్మాతగా మంచి విజయాన్ని దక్కించుకుంది నిహారిక కొణిదెల. స్వీయ నిర్మాణ సంస్థ పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ పతాకంపై నూతన తారాగణంతో ఈ సినిమాను తెరకెక్కించారు. తాజాగా నిహారిక నిర్మాతగా రెండో చిత్రాన్ని మొదలుపెట్టబోతున్నారు. సంగీత్ శోభన్ కథానాయకుడిగా నటించనున్న ఈ చిత్రానికి మానస శర్మ దర్శకురాలు.సంగీత్‌శోభన్ సోలో హీరోగా నటించనున్న తొలి చిత్రమిదే కావడం విశేషం. ఈ చిత్రానికి సంబంధించిన మరిన్ని వివరాలను త్వరలో వెల్లడించనున్నారు. దర్శకురాలు మానసశర్మ గతంలో 'ఒక చిన్న ఫ్యామిలీ స్టోరీ' వెబ్‌సిరీస్‌కి రచయితగా, 'బెంచ్‌లైఫ్' సిరీస్‌కి దర్శకురాలిగా పనిచేశారని, ఈ చిత్రం ద్వారా ఫీచర్‌ఫిల్మ్ డైరెక్టర్‌గా పరిచయమవుతున్నారని మేకర్స్ తెలిపారు.



# 4 రోజులు గర్ల్‌ఫ్రెండ్ ఇంట్లో' చిక్కుకుపోతే..

## ఓటీటీలోకి వచ్చేసిన మూవీ.!





తెలుగు యువ నటులు అంకిత్ కొయ్య, శ్రియా కొంతం జంటగా రూపొందిన రొమాంటిక్ లవ్‌స్టోరీ '14డేస్ గర్ల్‌ఫ్రెండ్ ఇంట్లో'. ఈ సినిమాకు శ్రీహర్ష దర్శకత్వం వహించగా.. సత్య నిర్మించాడు. మార్చి 07న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం మిక్స్‌డ్ టాక్‌తో నడిచింది. అయితే తాజాగా ఈ చిత్రం ఓటీటీలోకి వచ్చేసింది. ప్రముఖ ఓటీటీ వేదిక అమెజాన్ ప్రైమ్ ప్రస్తుతం ఈ సినిమా స్ట్రీమింగ్ అవుతుంది.ఈ సినిమా కథ విషయానికి వస్తే.. హర్ష (అంకిత్ కొయ్య) ఎప్పుడు ఫిల్మ్ మేకర్ అవ్వాలని కలలు కంటూ ఉంటాడు. అయితే ఈ క్రమంలోనే హర్షకి ఒక డేటింగ్ యాప్‌లో ఆహాన (శ్రియ కొంతం) అనే అమ్మాయి పరిచయం అవుతుంది. ఇద్దరి స్నేహం కాస్తా ప్రేమగా మారుతుంది. ఆహాన తల్లిదండ్రులు ఒక రోజు పెళ్లికి వెళ్లడంతో ఇంట్లో ఎవరు లేరని హర్షను తన ఇంటికి రమ్మని ఆహ్వానిస్తుంది. అలా తన గర్ల్‌ఫ్రెండ్‌ను కలవడానికి వెళ్లిన హర్షకు అదే ఇంట్లో 14 రోజులు ఉండాల్సి వస్తుంది. ఆహాన తల్లిదండ్రులకు, తాతకు తెలియకుండా హర్ష ఆ ఇంట్లో అన్ని రోజులు ఎలా గడిపాడు? హర్షను దాచడంలో ఆహాన ఎలాంటి కష్టాలు పడింది? పెళ్లికి వెళ్లిన ఆమె తల్లిదండ్రులు ఎందుకు అనుకోకుండా త్వరగా తిరిగి వచ్చారు? ఆహానకు ఎదురైన మరో సమస్య ఏమిటి? ఆ సమస్య నుంచి ఆహాన, హర్ష ఎలా తప్పించుకున్నారు అనే ప్రశ్నలకు సమాధానాలు తెలుసుకోవాలంటే ఈ సినిమాను తప్పక చూడాలి

# వర్కవుట్ కానీ జానర్ తో వస్తున్న టిల్లు..

## సక్సెస్ కొట్టేనా ??

సిద్దూ జొన్నలగడ్డ హీరోగా తెరకెక్కిన లేటెస్ట్ మూవీ జాక్. ఈ సినిమాలో కామెడీ స్పైగా డిఫరెంట్ రోల్‌లో కనిపించబోతున్నారు ఈ యంగ్ హీరో. మిషన్ బటర్‌ఫ్లై కోసం యాక్షన్‌తో పాటు కామెడీని కూడా బ్లెండ్ చేసి చూపించబోతున్నారు.ట్రైలర్ పాజిటివ్ వైబ్స్ క్రియేట్ చేసినా... ఈ సినిమా జానర్ మీద అనుమానాలు మాత్రం కంటిన్యూ అవుతున్నాయి.రీసెంట్ టైమ్స్‌లో స్పై థ్రిల్లర్‌లు పెద్దగా వర్కవుట్ కాలేదు.అందులోనూ కామెడీ మిక్స్ చేసిన స్పై థ్రిల్లర్లు దారుణంగా ఫెయిల్ అయ్యాయి. ఏజెంట్, రాజా విక్రమార్క సినిమాల విషయంలో ఇదే జరిగింది. కాస్త సీరియస్ నోట్‌లో చేసిన చాణక్య కూడా నిరాశపరిచింది.సక్సెస్ ట్రాక్‌లో ఉన్న సిద్దూ జొన్నలగడ్డ ఇలా ఫెయిల్యూర్ జానర్‌ను పిక్ చేసుకోవటంతో ఫ్యాన్స్ టెన్షన్ పడుతున్నారు. సిద్దూ బాడీ లాంగ్వేజ్‌కు పర్ఫెక్ట్‌గా సూట్ అయ్యే కథా కథనాలే అయినా... ఓవరాల్‌గా ఆ సినిమా ఆడియన్స్‌ను ఎంత వరకు మెప్పిస్తుంది అన్న విషయంలో టెన్షన్ కనిపిస్తోందిమరి ఈ అనుమానాలకు సిద్దూ చెక్ పెడతారా..? లేదంటే తాను కూడా సెంటిమెంట్‌ను కంటిన్యూ చేస్తూ నిరాశపరుస్తారా.? లెట్స్ వెయిట్ అండ్ సీ.




Printed,Published by,Owened by GADDAM NAGARAJU & Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad RNI. NO TELTEL/2022/83463 & Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com